

3 లో
మానసిక ప్రశాంతతకు యోగా దివ్య ఔషధం

RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM

## విలేకరులు కావలెను

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0

ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :190 | సంపాదకులు: కలిచేటి వెంకయ్య | సోమవారం 8 జూన్ 2026 | పేజీలు: 8 | వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad

# విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలు కావద్దు..

## భారత యువతకు నితిన్ నబిన్ పిలుపు!

భారతీయ యువత ఎవరి మాటలకు లొంగబోదన్న నితిన్ నబిన్

యువతను ప్రభావితం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని విమర్శలు

దేశ పురోగతి యువత కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉందన్న బీజేపీ చీఫ్

దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపు



**న్యూఢిల్లీ, సింధూరదర్శిని:** భారత యువత విదేశాల్లో కూర్చున్న కొందరు వ్యక్తుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిందని, వారు ఎవరి మాటలకూ లొంగరని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పేర్కొన్నారు. ప్రతికూల రాజకీయాలకు యువత దూరంగా ఉంటూ, సానుకూల దృక్పథంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నీట్-యూజీ, సీబీఎస్ఈ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన



# అవినీతిపై సీఎం విజయ్ ఉక్కుపాదం

టాస్మాక్ అక్రమ వసూళ్లకు తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే చెక్!

'టాస్మాక్'పై విజయ్ కీలక నిర్ణయం

మద్యం అమ్మకాల్లో లీకేజీలు, అనధికారిక 'పార్టీ ఫండ్' వసూళ్లను తక్షణమే అడ్డుకోవాలని ఆదేశం

ఈ అక్రమ వసూళ్ల ద్వారా నెలకు రూ. 102 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాకు గండి

తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (ంఎఖ) అధినేత సి.జోసెఫ్ విజయ్ తన మార్క్ పాలనను ప్రారంభించారు. శుక్రవారం జరిగిన తన తొలి క్యాబినెట్ సమావేశంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టే ప్రభుత్వ మద్యం విక్రయాల మిగతా 2లో...

# రాజకీయాల్లోకి రాఘవ లారెన్స్?

జూన్ 11న కీలక ప్రకటన!

తిరుచ్చి ఉపఎన్నికల్లో పోటీపై స్పందించిన రాఘవ లారెన్స్

తన రాజకీయ ప్రవేశంపై వస్తున్న ఊహాగానాలపై ప్రకటన

జూన్ 11న జీవితంలో ఒక కీలక నిర్ణయం ప్రకటిస్తానని వెల్లడి



ప్రముఖ నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ రాజకీయ అరంగేట్రంపై తమిళనాట జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తరఫున ఆయన తిరుచ్చి మిగతా 2లో...



# నేడు పశ్చిమ గోదావరి జిల్లాలో సీఎం పర్యటన


సిద్ధాంతంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్న సీఎం

రైతులతో సమావేశం కానున్న ముఖ్యమంత్రి

6 నెలల్లో 26.46లక్షల పాస్ పుస్తకాలు రైతులకు అందజేత

**అమరావతి, సింధూరదర్శిని:** గత ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాల్లోని తప్పులను సరిదిద్దుతూ ప్రజా ప్రభుత్వం రైతులకు కొత్త పుస్తకాలను అందిస్తోంది. రైతుల సమక్షంలోనే రీ సర్వే చేసి వారి ఆమోదంతో పాస్ పుస్తకాలను ఇస్తోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతీ నెలా మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో భాగంగా నేరుగా ఆయనే రైతులతో సమావేశమై వారి సమక్షంలోనే అధికారులతో భూమి వివరాలను మిగతా 2లో...

# మాస్కో అణుశక్తి మ్యూజియంను సందర్శించిన మంత్రి లోకేష్




మాస్కో (రష్యా): రష్యాలోని అతిపెద్ద అణుశక్తి మ్యూజియం (మాస్కో)ను ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. ఈ మ్యూజియం 25వేల చదరపుమీటర్ల విస్తీర్ణంలో 7అంతస్తుల్లో ఉంటుంది. సోవియట్ అణు ప్రాజెక్ట్ ప్రారంభ దశల నుంచి ఆధునిక అణుశక్తి రంగ అభివృద్ధి, భవిష్యత్తు శాస్త్రీయ అవకాశాల వరకు విస్తరించిన ప్రదర్శనలు మ్యూజియంలో ప్రత్యే కం. మ్యూజియంలో ఇంటరాక్టివ్ ప్రదర్శనలు, శాస్త్ర ప్రయోగశాలలు, గైడెడ్ టూర్లు ఉండటం వల్ల ఇది ప్రజలకు విజ్ఞానపరమైన అనుభవాన్ని అందిస్తోంది. 2023 నవంబర్లో ప్రారంభమైన ఈ మ్యూజియం ఇప్పటికే విశేష ప్రజాదరణ పొందింది. విజ్ఞానం, చరిత్ర, సాంకేతికతల సమన్వయ వేదికగా నిలుస్తోన్న ఈ మ్యూజియంను 80 దేశాలకు పైగా చెందిన 35 లక్షల మందికిపైగా సందర్శించినట్టు నిర్వాహకులు లోకేష్‌కు వివరించారు.

ఒకేసారి 2,100 మంది వరకు సందర్శకులను ఆతిథ్యం ఇవ్వగల సామర్థ్యం



ఈ కేంద్రానికి ఉంది. మాస్కో ప్రభుత్వం, శీయ్‌శీఎ స్టేట్ కార్పొరేషన్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ మ్యూజియం అణుశక్తి చరిత్రను మాత్రమే కాకుండా, శాంతిపూర్వక అణు వినియోగ విజయాలను కూడా సమగ్రంగా పరిచయం చేస్తోంది.

# ఎరువుల పంపిణీలో పారదర్శకతకు ఏపీఎఐఎంఎస్ 2.0 దోహదం

రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువుల పంపిణీ జరగాలి

కౌలు రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలి

కృత్రిమ కొరత, మళ్లింపులను అరికట్టేందుకు విజిలెన్స్ బృందాలు ఏర్పాటుచేయాలి

జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్



**అమరావతి, సింధూరదర్శిని:** రాష్ట్రంలో ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రూపొందించిన ఏపీఎఐఎంఎస్ 2.0 వ్యవస్థను విజయవంతంగా అమలు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఎరువుల పంపిణీని ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా అమలు చేసే అంశంపై ఆదివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. కొత్త విధానం అమలుతో కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. ఎరువుల పంపిణీపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి జిల్లా, క్షేత్రస్థాయిలో విజిలెన్స్ బృందాలను ఏర్పాటుచేయాలని సూచించారు. కృత్రిమ డిమాండ్, ఎరువుల మళ్లింపు, రైతుల్లో అనవసర ఆందోళనలను అరికట్టాలని ఆదేశించారు. వివిధ పంటలకు అవసరమైన ఎరువుల వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. పంటల సరళి, అంచనా డిమాండ్ ఆధారంగా మండల స్థాయిలో ముందస్తుగా ఎరువుల నిల్వలు ఉంచాలని సూచించారు. గత ఏడాది ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు మిగతా 2లో...

# గ్యాస్ సిలిండర్ ధర రూ.29పెంపు

మూడు నెలల్లో రెండోసారి వాత!

పెరిగిన ధర నేటి నుంచే అమల్లోకి

తాజా పెంపుతో ఢిల్లీలో రూ. 942కు చేరిన ధర

అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరగడమే కారణం

మార్చిలో సిలిండర్‌పై రూ. 60 పెంపు

**న్యూఢిల్లీ:** దేశంలోని మధ్యతరగతి, సామాన్య కుటుంబాలపై మరోసారి ధరల భారం పడింది. గృహ వినియోగానికి ఉపయోగించే 14.2 కిలోల ఎల్పీజీ (గ్రా+) వంటగ్యాస్ సిలిండర్ ధరను ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు (×ూజ, న్యూజూ, దీూజూ) రూ. 29 పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. ఈ పెంచిన ధరలు ఆదివారం (జూన్ 7) నుంచే దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. స్థానిక పన్నులు, రవాణా ఖర్చుల ఆధారంగా వివిధ నగరాల్లో ఈ ధరల్లో స్వల్ప మార్పులు ఉండవచ్చు. తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో



సిలిండర్ ధర రూ. 913 నుంచి రూ. 942కి పెరిగింది.

మిగతా 2లో...

# విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలు కావద్దు..

(మొదటిపేజీ తరువాయి)

భారీ నిరసనల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
ఝార్ఖండ్ రాజధాని రాంచీలో శనివారం జరిగిన 'మేధావుల సదస్సు' లో నితిన్ నబిన్ ప్రసంగించారు. విదేశీ గడ్డపై నుంచి డిజిటల్ క్యాంపెయిన్ల ద్వారా భారతీయ యువతను ప్రభావితం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "విదేశాల్లో కూర్చుని తామే భారత యువతకు దిశా నిర్దేశం చేయగలమని, వారిని కీలుబొమ్మలుగా మార్చవచ్చని కొందరు భావిస్తున్నారు. కానీ, భారత యువత గ్రామాల్లోని రైతుల మధ్య, కోచింగ్ సెంటర్లలో, కాలేజీ క్యాంపస్‌లలో నివసిస్తున్నారు. కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం వారు కీలుబొమ్మలుగా మారడానికి సిద్ధంగా లేరు" అని ఆయన ఉద్ఘాటించారు.

**ప్రజాస్వామ్య నిరసనలు ఒకే.. కానీ..**

దేశ పురోగతి యువత కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉందన్న నబిన్.. వారిని ప్రతికూల రాజకీయాల్లోకి లాగాలని చూస్తున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపే హక్కు అందరికీ ఉందని, అయితే ప్రజాస్వామ్య ప్రమాణాలను కాలరాసే ప్రయత్నాలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికలను దేశాభివృద్ధికి ఉపయోగించాలి తప్ప, సమాజంలో అలజడులు సృష్టించడానికి కాదని హితవు పలికారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన పొలిటికల్ సెటైరిస్ట్ అభిజీత్ దిప్కే స్థాపించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' కి సోషల్ మీడియాలో మిలియన్ల కొద్దీ ఫాలోవర్లు ఉన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన కార్యక్రమం జరిగింది. పరీక్షల అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనల వేడి దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారితీసిన తరుణంలో.. బీజేపీ జాతీయ అధ్యక్షుడి వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి.

# నేడు పశ్చిమ గోదావరి జిల్లాలో సీఎం పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

చదివించి పుస్తకాలను అందజేస్తున్నారు. సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం సిద్ధాంతంలో మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొననున్నారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ అనంతరం వారితో ప్రత్యేకంగా భేటీ అవుతారు.

**ఆరు నెలల్లో 26.46 లక్షల పాస్ పుస్తకాలు అందజేత**

జనవరి నుంచి ప్రభుత్వం రీ సర్వే నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తోంది. ఇప్పటి వరకు 6,688 గ్రామాల్లో రీ-సర్వే నిర్వహించింది. అందులో 6,459 గ్రామాలకు చెందిన 26.46 లక్షల మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందించింది. వచ్చే 9 నెలల్లో మరో 10,357 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం విధించారు. ఈ గ్రామాలకు సంబంధించి మొత్తం 67.32 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు ప్రభుత్వం పంపిణీ చేయనుంది. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తొలిసారి బ్లాక్‌చైన్ ఆధారిత భూ రికార్డుల వ్యవస్థను ఏపీ ప్రభుత్వం అమలు చేస్తోంది. ప్రతీ భూ యూనిట్‌కు శాశ్వత బ్లాక్‌చైన్ ఐడీ ఇస్తోంది. దీని వల్ల ఒకసారి నమోదైన సమాచారాన్ని ఎవరూ మార్చడానికి అవకాశం ఉండదు. భూముల సర్వే ప్రారంభం నుంచి తుది రికార్డు వరకు ప్రతి దశలో ఈ-కేవైసీ తప్పని సరి చేసింది. తొలుత రైతుకు డ్రాఫ్ట్ పుస్తకాన్ని అందించి... రైతు తన వివరాలను పరిశీలించుకుని ఈ-కేవైసీ ద్వారా ధృవీకరించిన తర్వాతే తుది పాస్ పుస్తకం ముద్రణకు వెళ్తోంది.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా ఉదయం 10.25 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 11 గంటలకు పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామానికి చేరుకుంటారు. 11.15 గంటలకు మీ భూమి - మీ హక్కు ప్రజా వేదిక సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 02.30 గంటలకు రైతులతో సమావేశమవుతారు. 03.15 గంటలకు టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలను ముగించుకుని సాయంత్రం 05.35 గంటలకు అమరావతి చేరుకుంటారు.

# రాజకీయాల్లోకి రాఘవ లారెన్స్?

(మొదటిపేజీ తరువాయి)

ఈస్ట్ అసెంబ్లీ ఉపఎన్నికలో పోటీ చేయబోతున్నారంటూ మీడియాలో విస్తృతంగా కథనాలు వస్తున్నాయి. ఈ ప్రచారంపై స్పందించిన లారెన్స్, తన భవిష్యత్తుకు సంబంధించి ఒక అత్యంత కీలకమైన నిర్ణయాన్ని జూన్ 11న ప్రకటించనున్నట్లు తెలిపి ఉత్కంఠను మరింత పెంచారు.

**ఏమిటీ ప్రచారం?**

తమిళనాడులోని 'తిరుచ్చి ఈస్ట్' అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో ఉపఎన్నిక జరగనుంది. సీఎం విజయ్ రాజీనామాతో ఈ స్థానం ఖాళీ అయినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో, ఈ ఉపఎన్నికలో విజయ్ పార్టీ టీవీకే అభ్యర్థిగా రాఘవ లారెన్స్ బరిలోకి దిగుతారని వార్తలు వెల్లువెత్తాయి. సోషల్ మీడియాతో పాటు ప్రధాన మీడియా ఛానెళ్లలోనూ ఇదే అంశంపై చర్చ జరగడంతో, లారెన్స్ రాజకీయ ప్రవేశం ఖాయమనే సంకేతాలు వెలువడ్డాయి.

**ఊహాగానాలపై లారెన్స్ క్లారిటీ**

ఈ వార్తలు శ్రుతిమించడంతో రాఘవ లారెన్స్ స్వయంగా ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. "గత కొన్ని రోజులుగా నేను తిరుచ్చి ఈస్ట్ ఉపఎన్నికలో పోటీ చేస్తున్నట్లు వస్తున్న వార్తలపై క్లారిటీ కోసం మీడియా మిత్రులు నన్ను సంప్రదిస్తున్నారు. ఈ ఊహాగానాలకు తెరదించడానికే ఈ ప్రకటన చేస్తున్నాను" అని ఆయన తన నోట్‌లో పేర్కొన్నారు.

**జూన్ 11న అసలు విషయం**

తన ప్రకటనకు ముగింపు ఇస్తూ లారెన్స్ మరింత ఆసక్తిని రేకెత్తించారు. "షూటింగ్ పూర్తయిన మరుసటి రోజు, అంటే జూన్ 11వ తేదీ, గురువారం ఉదయం 9:30 గంటలకు మా అమ్మ ఆశీస్సులతో నా జీవితానికి సంబంధించిన ఒక అత్యంత ముఖ్యమైన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తాను" అని వెల్లడించారు. లారెన్స్ రాజకీయాల్లోకి వస్తారా? వస్తే ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారు? లేక మరేదైనా కొత్త విషయం ప్రకటిస్తారా? అనే ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే జూన్ 11 వరకు ఆగాల్సిందే.

# అవినీతిపై సీఎం విజయ్ ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి)

సంస్థ 'టాస్మాక్' (తాసాహితీ) ప్రక్షాళనపై ఆయన ఉక్కుపాదం మోపారు. టాస్మాక్ హోల్‌సేల్, రవాణా, రిటైల్ విక్రయాలలో జరుగుతున్న భారీ నిధుల మళ్లింపును, అనధికారిక 'పార్టీ ఫండ్' వసూళ్లను తక్షణమే నిలిపివేయాలని అధికారులను ఆదేశించారు. మద్యం విక్రయాల ద్వారా వచ్చే ప్రతి రూపాయి నేరుగా ప్రభుత్వ ఖజానాకే చేరాలని స్పష్టం చేశారు.
సమావేశంలో ఉన్నతాధికారులు సీఎం విజయ్‌కు సమర్పించిన నివేదికల ప్రకారం.. టాస్మాక్ సరఫరా వ్యవస్థలో నెలకు సుమారు రూ. 102 కోట్ల మేర అనధికారిక వసూళ్లు జరుగుతున్నట్లు తేలింది. ఈ లెక్కన గత ఐదేళ్లలో దాదాపు రూ. 1,600 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు కాకుండా పక్కదారి పట్టినట్లు అంచనా వేస్తున్నారు. మద్యం తయారీదారుల నుంచి రిటైల్ దుకాణాల వరకు ప్రతి లిక్కర్ కేస్‌పై రూ. 90, బీర్ కేస్‌పై రూ. 40, వైన్ కేస్‌పై రూ. 20 చొప్పున ఈ అక్రమ వసూళ్ల నెట్‌వర్క్ నడుస్తోంది. దీనితో పాటు వివాదాస్పదంగా మారిన 'రూ. 10 ఖాళీ సీసాల డిపాజిట్ స్కీమ్'లో కూడా పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని గుర్తించారు. ఈ అక్రమాలను అరికట్టేందుకు జూన్ చివరి నాటికి డిపాజిట్ మొత్తాన్ని నేరుగా ఎంఆర్‌పీ (వీఠా) లో కలపడం లేదా డిజిటల్ రీఫండ్స్ ప్రవేశపెట్టడం వంటి సంస్కరణలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

**ఆదాయం పోయినా పర్లేదు**

ఎన్నికల హామీల్లో భాగంగా పాఠశాలలు, ప్రార్థనా మందిరాలు, బస్టాండ్‌లకు 500 మీటర్ల పరిధిలో ఉన్న 717 మద్యం షాపులను మూసివేయాలని సీఎం విజయ్ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏడాదికి సుమారు రూ. 8,000 కోట్ల ఆదాయం తగ్గనుంది. అయినప్పటికీ, ఆ నష్టాన్ని పూడ్చడానికి మద్యం ధరలను పెంచే ఆలోచన లేదని క్యాబినెట్ స్పష్టం చేసింది. ఈ సంస్కరణలపై మద్య నిషేధం, అబ్కారీ శాఖ మంత్రి కె. విగ్నేష్ మాట్లాడుతూ.. "అవినీతి ద్వారా లేదా ప్రజల బాధల ద్వారా వచ్చే ఆదాయం మా ప్రభుత్వానికి అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు. లీకేజీలను తక్షణమే అరికట్టి, ప్రజల సొమ్మును తిరిగి ప్రభుత్వ ఖజానాకు చేర్చడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.
'మద్య రహిత తమిళనాడు' లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రక్షాళనలో టాస్మాక్ తర్వాత మైనింగ్ శాఖలోని అక్రమాలపై సీఎం విజయ్ దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. ఈ తొలి క్యాబినెట్ సమావేశంలో ఎన్నికల హామీలకు సంబంధించిన 436 పథకాలపై కూడా మంత్రుల బృందం సమగ్ర సమీక్ష నిర్వహించింది.

# ఎరువుల పంపిణీలో పారదర్శకతకు ఏపీఎఐఎంఎస్ 2.0 దోహదం

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవాలని ఆదేశించారు. కృష్ణ, కాకినాడ జిల్లాల్లో పైలేట్ ప్రాజెక్ట్ కింద కేంద్ర ప్రభుత్వం తయారు చేసినటువంటి ఎఫ్ ఎఫ్ ఎస్ ద్వారా ఎరువులు బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని, మిగతా 26 జిల్లాల్లో ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు జరుగుతుందని వెల్లడించారు. ఎరువుల పంపిణీ ప్రక్రియకు ఆటంకం కలిగించేలా తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. సీఎం కార్యదర్శి రాజమౌళి మాట్లాడుతూ ఎరువుల మళ్లింపును అరికట్టేందుకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారులు ప్రతిరోజూ విశ్లేషణాత్మక నివేదికలు సమర్పించాలని, రైతుల సమస్యల పరిష్కారానికి రియల్‌టైమ్ గ్రీవెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాల మధ్య ఉత్తమ విధానాలను పంచుకుంటూ సమస్యల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీఎఐఎంఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసి రైతులకు పారదర్శక, వేగవంతమైన ఎరువుల పంపిణీని నిర్ధారించాలని అన్ని జిల్లాల అధికారులకు సమావేశం ముగింపులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ జిలానీ ఏపీఎఐఎంఎస్ 2.0 అభివృద్ధి పురోగతి, జిల్లాల సన్నద్ధతపై వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రైతు సేవా కేంద్రాలకు (ఆర్ఎస్‌కేలు) లాగిన్ వివరాలు అందజేసినట్లు తెలిపారు. ఖరీఫ్-2025 ఈ-క్రాప్ బుకింగ్ పరిధిలో ఉన్న రైతుల జాబితాను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ఎరువుల రిటైలర్లు, పీఏసీఎస్‌లను ఏపీఎఐఎంఎస్ 2.0లో నమోదు చేసి సంబంధిత రైతు సేవా కేంద్రాలకు అనుసంధానం చేసినట్లు తెలిపారు. అన్ని వర్గాల రైతులు తమకు సమీపంలోని గుర్తింపు పొందిన రిటైలర్ల ద్వారా ఎరువులను కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన సాధారణ ఎరువుల సిఫార్సుల ఆధారంగానే ఎరువుల కేటాయింపు జరుగుతుందని చెప్పారు.

# హైదరాబాదులో చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధం

-నాంపల్లిలో రేపు రాత్రి నుంచి చేప ప్రసాదం పంపిణీ - తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు
-నగరంలో రెండు రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమలు
-మృగశిర కార్తె రాత్రి రావడంతో ఈసారి రాత్రి 9 గంటలకు ప్రారంభం
-ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

హైదరాబాద్, సింధూరదర్శిని: హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏటా నిర్వహించే బత్తిని సోదరుల చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధమైంది. మృగశిర కార్తెను పురస్కరించుకుని ఆస్తమా రోగులకు అందించే ఈ ప్రసాదం పంపిణీ రేపు (జూన్ 8) రాత్రి 9 గంటలకు ప్రారంభం కానుంది. మృగశిరకార్తె రాత్రి ప్రవేశిస్తుండటంతో ఈ మార్పు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. జూన్ 9వ తేదీ రాత్రి వరకు ఈ పంపిణీ నిరంతరాయంగా కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో తెలంగాణ ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి స్వయంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌ను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఫ్యాన్లు, కూలర్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, సీపీఆర్ బృందాలను సిద్ధంగా ఉంచారు. భద్రత కోసం పోలీసులు, షీ టీమ్స్, సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు.



చేప ప్రసాదం పంపిణీ నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షలు జూన్ 8 ఉదయం 6 గంటల నుంచి జూన్ 9 రాత్రి 8 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఆర్టీసీ బస్సులు, వ్యాన్లలో వచ్చేవారు గాంధీభవన్ లేదా గృహకల్ప వద్ద, ఆటోల్లో వచ్చేవారు షెజాన్ హోటల్ వద్ద దిగి గ్రౌండ్స్‌కు చేరుకోవాలి. ఈనేపథ్యంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని పోలీసులు సూచించారు.

# గ్యాస్ సిలిండర్ ధర రూ. 29 పెంపు




(మొదటిపేజీ తరువాయి)

గత మూడు నెలల వ్యవధిలో వంటగ్యాస్ ధరలు పెరగడం ఇది రెండోసారి.
పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ ఇంధన మార్కెట్లో ముడి చమురు, గ్యాస్ ధరలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా భారతదేశానికి గ్యాస్ సరఫరా అయ్యే కీలకమైన హర్మూజ్ జలసంధి మార్గంలో ఏర్పడిన అంతరాయాలు దేశీయ ధరలపై ప్రభావం చూపాయి. ఈ సవరణకు ముందు వరకు చమురు సంస్థలు దేశీయ ఎల్పీజీ విక్రయాలపై సిలిండర్‌కు సుమారు రూ. 703 వరకు నష్టాన్ని భరిస్తూ వచ్చాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఈ తాజా పెంపు తర్వాత కూడా అంతర్జాతీయ కొనుగోలు ధరకు, దేశీయ విక్రయ ధరకు మధ్య ఉన్న వ్యత్యాసం పూర్తిగా భర్తీ కాలేదని తెలుస్తోంది. గత మార్చి నెలలో కూడా సిలిండర్ ధరను రూ. 60 పెంచిన సంగతి తెలిసిందే.

**మండిపోతున్న పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ**


వంటగ్యాస్ మాత్రమే కాకుండా, కొన్ని వారాలుగా ఇతర ఇంధన ధరలు కూడా సామాన్యుడిని బెంబేలెత్తిస్తున్నాయి. మే మధ్య వారం నుంచి ఇప్పటివరకు పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ. 7.50 వరకు పెరగ్గా, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (జచీ+) ధరలు కిలోకు రూ. 6 వరకు పెరిగాయి. ఇంత పెరిగినప్పటికీ, ఆయిల్ కంపెనీలు ఇంకా పెట్రోల్‌పై లీటరుకు రూ. 11, డీజిల్‌పై రూ. 33.6 చొప్పున నష్టాన్ని భరిస్తున్నట్టు సమాచారం.
ఈ వరుస ధరల పెంపు దేశంలోని కోట్ల మంది గృహిణుల నెలవారీ బడ్జెట్‌ను తలకిందులు చేస్తోంది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (గావీఖ్) లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి రాయితీ (ాబఎంఙుఎ) జమ అవుతున్నప్పటికీ, రాయితీ లేని సాధారణ వినియోగదారులు మాత్రం ఈ భారాన్ని పూర్తిగా మోయక తప్పడం లేదు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు ప్రభుత్వం పైపెడ్ నేచురల్ గ్యాస్ (గచీ+) వంటి ప్రత్యామ్నాయాలను ప్రోత్సహిస్తున్నప్పటికీ, అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గులు సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతూనే ఉన్నాయి.

# భూమి వైపు దూసుకొస్తున్న సౌర తుపాను.. జీ3 హెచ్చరిక జారీ!



సూర్యుడి నుంచి వెలువడిన ఒక భారీ సౌర తుపాను భూమి వైపు వేగంగా దూసుకొస్తోంది. ఈ తుపాను రేపు (జూన్ 8) సోమవారం నాటికి భూమిని తాకే అవకాశం ఉందని అమెరికాకు చెందిన నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ (చీూుూ) స్పేస్ వెదర్ ప్రిడిక్షన్ సెంటర్ (ాబ్రొజ) అంచనా వేసింది. ఈ నేపథ్యంలో జీ3 (తీవ్రమైన) స్థాయి జియోమ్యాగ్నెటిక్ తుపాను హెచ్చరికను జారీ చేసింది. జూన్ 9న కూడా జీ2 స్థాయి ప్రభావం ఉండొచ్చని తెలిపింది. జూన్ 6న సూర్యుడిపై ఉన్న యాక్టివ్ రీజియన్ 4461 నుంచి ఈ సౌర విస్ఫోటనం (కరోనల్ మాస్ ఎజెక్షన్) సంభవించింది. ఇది సెకనుకు సుమారు 1,400 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ సౌర తుపాను భూమి అయస్కాంత క్షేత్రంతో కలిసినప్పుడు జియోమ్యాగ్నెటిక్ తుపాను ఏర్పడుతుంది. ఈ తుపాను ప్రభావంతో సాధారణంగా ధ్రువ ప్రాంతాల్లో కనిపించే అరోరా కాంతులు (నార్తర్న్, సదరన్ లైట్స్) తక్కువ అక్షాంశాల వద్ద కూడా కనిపించే అవకాశం ఉంది. ఉత్తర భారతదేశం, ఐరోపాలోని కొన్ని ప్రాంతాలు, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో వాతావరణం అనుకూలిస్తే ఈ అద్భుత దృశ్యాలను వీక్షించవచ్చు. అయితే ఉత్తరార్ధగోళంలో వేసవి కారణంగా రాత్రి సమయం తక్కువగా ఉండటం వీక్షణకు కొంత ఆటంకం కలిగించవచ్చు. జీ3 స్థాయి తుపాను వల్ల పవర్ గ్రిడ్లలో స్వల్ప హెచ్చుతగ్గులు, శాటిలైట్ నావిగేషన్ వ్యవస్థల్లో చిన్నపాటి సమస్యలు, హై-ఫ్రీక్వెన్సీ రేడియో కమ్యూనికేషన్లకు అంతరాయాలు ఏర్పడవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే, పెద్ద ఎత్తున నష్టం జరగకపోవచ్చని అంచనా వేస్తున్నారు. సూర్యుడు ప్రస్తుతం సోలార్ సైకిల్ 25లో చురుకైన దశలో ఉండటంతో ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని శాస్త్రవేత్తలు వివరించారు.





# వైభవంగా పేరంటాలమ్మకు పొంగళ్ళు

**మాజీ సర్పంచ్ చిట్టేటి నారాయణ ఆధ్వర్యంలో పొంగళ్ళు**


**మేళతాళాలతో గ్రామస్తులు పొంగళ్ళు**

**పొంగళ్లకు హాజరైన ఎమ్మెల్యే, నానాజీ, పెన్వర్ ఆక్వా కంపెనీ డైరెక్టర్**



గూడూరు( సింధూర దర్శిని) 7 జూన్ నెల్లూరు జిల్లా ; చిల్లకూరు మండల పరిధిలోని గుత్తా వారి పాలెం గ్రామంలో స్వయంభుగా వెలసియున్న శ్రీశ్రీశ్రీ పేరంటాలమ్మకు మాజీ సర్పంచ్ చిట్టేటి నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్తుల ందరూ కలిసి అమ్మవారికి పొంగళ్లను పొంగించేం దుకు గ్రామస్తులు సామూహికంగా మేళ తాళాలతో వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పొంగళ్ళు పెట్టి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చిట్టేటి నారాయణ ఆహ్వానం మేరకు పొంగళ్ల కార్యక్రమానికి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, పెంచలకోన మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తానంకి నానాజీ, పెన్వర్ ఆక్వా కంపెనీ డైరెక్టర్ గంట మధు కృష్ణ పాల్గొన్నారు. వీరికి పూల బొకే అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు



దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, ఓడూరు సతీష్ రెడ్డి, అబ్దుల్ రహీం, చిరంజీవి, గ్రామస్తులు భారీగా చాకిరి యశ్వంత్, ఇరగ రాజు ఏడుకొండలు, పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే విస్తృత తనిఖీలు



గూడూరు ( సింధూర దర్శిని) 7 జూన్ నెల్లూరు జిల్లా ; జిల్లా ఇంచార్జి ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ సౌజన్య సూచనలతో ఆదివారం సాయంత్రం పొదలకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో మనుబోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరంపల్లి గ్రామం అరుంధతి వాడలో విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో మనుబోలు ఎస్సై మరియు 15 మంది పోలీసు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం పాల్గొంది. ఈ ఆపరేషన్ సందర్భంగా సుమారు 150 ఇళ్లను తనిఖీ చేసి, అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల వివరాలను పరిశీలించారు.తనిఖీలలో భాగంగా సరైన పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలు మరియు 3 ఆటో రిక్షాలను గుర్తించి స్వాధీనం చేసుకుని తదుపరి పరిశీలన కోసం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా, పాత కేసులలో ముద్దాయిగా ఉన్న ఒక రౌడీ షీటర్‌ను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా హెచ్చరించి పంపించారు. అనంతరం గ్రామ ప్రజలకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, రోడ్డు భద్రతా నియమాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, మహిళలు మరియు చిన్నారుల రక్షణ, అత్యవసర సేవల కోసం డయల్-112 వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## వెండి లక్ష్మీదేవి ప్రతిమ బహుకరణ



గూడూరు (సింధూర దర్శిని) 7 జూన్ నెల్లూరు జిల్లా ; చిల్లకూరు మండలంలోని కలవకొండ క్షేత్రంలో వెలసియున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి అమ్మవార్లకు ఆదివారం దనేకుల జగన్ మోహన్ రావు సతీమణి భూలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించి 20 గ్రాముల వెండి లక్ష్మీదేవి ప్రతిమను ఆలయంలో అందజేశారు.

# మానసిక ప్రశాంతతకు యోగా దివ్య ఔషధం

**జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు**

నెల్లూరు (సింధూర దర్శిని) 7 జూన్ నెల్లూరు జిల్లా ; యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని చాటి చెబుతూ నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమానికి నెల్లూరులో విశేష స్పందన లభించింది.ఆదివారం స్వర్ణాల చెరువు ట్యాంక్‌బండ్ వద్ద ఇరుగాలమ్మ అమ్మవారి ఆలయ సమీపంలో యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అధిక సంఖ్యలో యోగాభ్యాసకులు పాల్గొని యోగా సాధన చేశారు.జాయింట్ కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు ప్రజలతో కలిసి యోగాసనాలు ఆచరించారు. స్వర్ణాల చెరువు ప్రాంతం యోగ సాధకులతో కళకళలాడింది.

**మనసును శరీరంతో అనుసంధానించే అద్భుత ప్రక్రియ యోగా : జాయింట్ కలెక్టర్**

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరం యోగ అని పేర్కొన్నారు. చంచలమైన మనసును ఏకాగ్రతతో శరీరంలో నిలిపి ఉంచే ప్రక్రియ యోగ అని తెలిపారు. శరీరం, మనసు ఒకే లక్ష్యంపై కేంద్రీకృతమైతే మనిషి అద్భుత విజయాలు సాధించగలడని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లా నలుమూలలకు



విస్తరించేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల దినచర్యలో యోగాను భాగం చేయడమే యోగాంధ్ర ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. యోగా సాధన ద్వారా అనారోగ్యాలకు దూరంగా ఉండి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగంగా జూన్ 8న రామతీర్థం బీచ్ వద్ద, జూన్ 12న రెసిడెన్షియల్ అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో థీమాటిక్ యోగా, జూన్ 16న రామతీర్థం బీచ్‌లో, జూన్ 17న స్వర్ణాల చెరువు వద్ద ప్రత్యేక పర్యాటక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో భారీ స్థాయిలో సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.యోగా గురువులు ముత్యాల రవీంద్ర, సలీనా పర్యవేక్షణలో యోగాభ్యాసకులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి, ఐటిడిఏ పీఓ శ్రీనివాసరావు, ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాసరాజు, మున్సిపల్ కార్పొరేషన్ డీడీ మాధురి, మెప్మా, డీఆర్డీఏ పీడీలు కిరణ్ కుమార్, నాగరాజకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# జొన్నవాడ క్షేత్రంలో యోగ శిక్షణ

**ఆలయ సహాయక కమిషనర్ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి**

బుచ్చిరెడ్డిపాలెం( సింధూర దర్శిని) 7 జూన్ నెల్లూరు జిల్లా ; అంతర్జాతీయ యోగా దినోత్సవం-2026ను పురస్కరించుకొని కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ విజయవాడ వారి ఆదేశాలు మేరకు శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 14 రోజుల యోగా శిక్షణ కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా యోగా నిపుణులు యోగ సాధన వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత మరియు రోగనిరోధక శక్తి పెంపొందించడంలో యోగ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మొదటి రోజు అష్టాంగ యోగ,



సూక్ష్మ వ్యాయామాలు, పవర్ యోగ మరియు ప్రాణాయామం పై ప్రత్యేక శిక్షణ అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది, భక్తులు మరియు యోగా సాధకులు ఉత్సాహంగా యోగాభ్యాసం నిర్వహించారు. ఈ యోగా శిక్షణ కార్యక్రమం జూన్ 20 వరకు ప్రతి రోజు ఉదయం 7 గంటలకు నిర్వహించబడుతుందని, ఆసక్తి గల భక్తులు, యువత, మహిళలు మరియు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని యోగ సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆలయ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సిబ్బంది, యోగా శిక్షకులు మరియు భక్తులు పాల్గొన్నారు.



# భద్రత ఏర్పాట్లపై సమీక్ష

ఈ నెల 09 న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

ఈ నెల 09 వ తేది నుండి 11 వ తేది వరకు 3 రోజుల పాటు రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటన

ఎఎస్ఎల్‌లో భాగంగా ముందస్తు భద్రతా ఏర్పాట్లపై సమీక్ష : జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ

ముఖ్యమంత్రి , గవర్నర్ పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావు ఉండరాదు : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

పక్కాగా బందోబస్తు నిర్వహణ పక్కగా ఉండాలి:జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు

తిరుపతి( సింధూరదర్శిని) 7 జూన్ తిరుపతి జిల్లా; ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9వ తేదీ, మరియు ఈ నెల 09 వ తేది, నుండి 11 వ తేది వరకు 3 రోజులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ తిరుపతి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ప్రముఖుల పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ స్పష్టం చేశారు.ఆదివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన ముందస్తు భద్రతా శ్రేణి లైజన్ (ఎ.ఎస్.ఎల్) అధికారుల సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు లతో కలిసి సమీక్ష నిర్వహించి ప్రముఖుల పర్యటనలో భాగంగా ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 09 ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు ఈ నెల 09 వ తేది నుండి 11 వ తేది వరకు 3 రోజులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ తిరుపతి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ప్రముఖుల పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ముఖ్యమంత్రి, గవర్నర్, పర్యటనల నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ స్పెషలిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చేయాలని, సేఫ్ రూమ్, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌లు, అవసరమైన రక్త గ్రూపులు, మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అగ్నిమాపక శాఖ ఫైర్ ఇంజిన్‌లతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రముఖులకు అందించే ఆహారాన్ని నిబంధనల మేరకు పరీక్షించాలని ఆదేశించారు. ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. కాన్వాయ్ వాహనాలు మంచి కండీషన్‌లో ఉండేలా ముందుగానే పరిశీలించాలని తెలిపారు. ప్రముఖులకు భోజన, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. విమానాశ్రయం లోని వీఐపీ లాంజ్‌లో అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని ఎయిర్‌పోర్ట్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ అంశాలు, కేటాయించిన విధుల్లో అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని డీఎస్‌ఓను సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు కట్టుదిట్టంగా ఉండాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ అధికారి వెంకట రాముడు, అడిషనల్ ఎస్పీలు రవి మనోహరాచారి, వెంకటరావు, నాగభూషణరావు, వెంకటరాముడు, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్‌డీఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్, సీఐఎస్ఎఫ్ అధికారి అనురాగ్ యాదవ్, ఐబీ అధికారి శిరీషా, డీఎస్పీలు రామకృష్ణా చారి, చంద్రశేఖర్, భక్తవత్సలం, రామకృష్ణ, చిరంజీవి, ప్రసాద్, రాంబాబు, అంకారావు, వెంకటనారాయణ, డీఎఫ్ఓ రమణయ్య, ఇంటెజెన్సీ అధికారి నాగబాబు, ఆర్టీఓ మురళీమోహన్, డీఎస్ఓ రాజు, డీఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, జిల్లా పంచా యతీ అధికారి సుశీల దేవి, ఆర్ అండ్ బి ఎస్ఈ, రాజా నాయక్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమల్లేశ్వర రెడ్డి, డి ఆర్ డి ఎ పి డి శోభన్ బాబు,డీఐపీఆర్ఓ గురుస్వామి చెట్టి, రేణిగుంట తహశీల్దార్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్: జాతీయ రహదారి నుండి పునపరి వారి పాలెం గ్రామానికి తారు రోడ్డు ప్రారంభం

నాలుగు కోట్ల రూపాయల నిధులతో తారు రోడ్డు నిర్మాణం ప్రారంభం





గూడూరు( సింధూర దర్శిని) 7 జూన్ నెల్లూరు జిల్లా ; చిల్లకూరు మండలంలోని పునపరి వారి పాలెం గ్రామానికి జాతీయ రహదారి నుండి వేసిన తారు రోడ్డు ను ఆదివారం సాయంత్రం పెంచలకోన మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తానంకి నానాజీతో కలిసి, పెన్వర్ ఆక్వా కంపెనీ డైరెక్టర్ గంట మధు కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే , టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం సునీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 16వ నంబర్ జాతీయ రహదారి నుండి నాలకోట్ల రూపాయల మహాత్మా గాంధీ ఎన్ ఆర్ జి ఈ ఎస్ నిధులతో 2.12 కిలోమీటర్ల పొడవున పునపరి వారి పాలెం గ్రామం వరకు వేసిన తారురోడ్డును ప్రారంభించడం జరిగింది తెలిపారు.

ఈ కార్యక్రమంలో దువ్వూరు రాజశేఖర్ రెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, చిట్టేటి నారాయణ, బత్తల సుబ్బారెడ్డి, కీరవాణి, చాకిరి యశ్వంత్, గుండాల లీలావతి, చిరంజీవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.






## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పై సమావేశం

విజయవాడ సింధూర దర్శిని: విజయవాడలో జరిగిన రాష్ట్ర ఏపీ జేఏసీ అమరావతి కార్యవర్గ సమావేశంలో చిల్లకూరు తాసిల్దార్ పెళ్లకూరు గోపీనాథ్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పై సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్ర గవర్నర్ నెల్లూరు జిల్లాకు రాక

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు (సింధూర దర్శిని) 7 జూన్ నెల్లూరు జిల్లా ; ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఈ నెల 9వ తేదీన నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 9వ తేదీ ఉదయం 9.35 గంటలకు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి, ఉదయం 10.50 గంటలకు నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలిప్యాడ్‌కు చేరుకుంటారని తెలిపారు. అనంతరం ఉదయం 11.00 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి, ఉదయం 11.15 గంటలకు గోలగమూడి రోడ్డులోని కనుపర్తిపాడు వద్ద ఉన్న వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు.అక్కడ ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 12.40 గంటల వరకు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం 10, 11 మరియు 12వ స్నాతకోత్సవ (కాన్వొకేషన్)కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12.50 గంటలకు వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్ నుండి బయలుదేరి, మధ్యాహ్నం 1.05 గంటలకు నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలి ప్యాడ్‌కు చేరుకుని మధ్యాహ్నం 1.15 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 1.50 గంటలకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు.అక్కడి నుండి మధ్యాహ్నం 2.00 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి మధ్యాహ్నం 2.20 గంటలకు తాజ్ తిరుపతికి చేరుకుని బస చేస్తారని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలకు అవగాహన




నెల్లూరు (సింధూర దర్శిని) 7 జూన్ నెల్లూరు జిల్లా ; జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్. పి అడ్మిన్ సౌజన్య సూచనలతో జిల్లా వ్యాప్తంగా ముఖ్య కూడళ్ళు, హైవేలు, ప్రమాద ప్రాంతాల్లో అవగాహన చేపడుతున్నారు. జిల్లాను 6 డివిజన్లుగా విభజించి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ తప్పనిసరి, డ్రంక్ అండ్ డ్రైవింగ్, ఓవర్ స్పీడింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ వినియోగం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రజలకు సూచనలు ఇస్తున్నారు. హైవేల్లో జాగ్రత్తగా ప్రయాణించాలని, ప్రామాణిక హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణ రక్షణ సాధ్యమని, అత్యవసర పరిస్థితుల్లో 112 కు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ ౦9193929034l3 సంప్రదించాలని సూచించారు.

## అమ్మవారికి రెండు జతల మంగళసూత్రములు

### ఆలయ సహాయక కమిషనర్ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి

బుచ్చిరెడ్డిపాలెం( సింధూర దర్శిని) 7 జూన్ నెల్లూరు ; జొన్నవాడ క్షేత్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో హైదరాబాద్ వాస్తవ్యులు శింగంశెట్టి సుబ్బారావు శ్రీ అమ్మవారి అలంకరణ నిమిత్తం 7 గ్రాముల 950 మిల్లీ గ్రాములు గల బంగారు మంగళ సూత్రములు రెండు జతలు భక్తి తో సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి దాత గోత్రనామములతో శ్రీ మల్లికార్జున స్వామి వారికి శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి దాతలకు శ్రీవార్ల శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదములు అందజేశారు.



## మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల



నెల్లూరు (సింధూరదర్శిని) 7 జూన్ నెల్లూరుజిల్లా; ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ Meekosam.ap.gov.in ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సం2బంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చును. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది.అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## స్వామి అమ్మవార్లకు ప్రత్యేకపూజలు

### ఆలయ చైర్మన్ అశోక్ రెడ్డి, సహాయక కమిషనర్ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి




బుచ్చిరెడ్డిపాలెం ( సింధూర దర్శిని) 7 జూన్ నెల్లూరు జిల్లా; ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో నెల్లూరు జిల్లా కో–ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి ఆదివారం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించారు. ఆలయ అర్చకులు అతిథుల గోత్రనామాలతో శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపించి, శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదములు అందజేశారు. అనంతరం అతిధులకు వేద ఆశీర్వచనం అందజేశారు.

## లారీని ఢీకొన్న ప్రైవేట్ బస్సు



గూడూరు ( సింధూర దర్శిని) 7 జూన్ నెల్లూరు జిల్లా ; ముందు వెళ్తున్న లారీని వెనక నుండి ప్రైవేట్ బస్సు ఢీకొంది. పోలీసుల వివరాల మేరకు చిల్లకూరు మండలంలోని వరగలి క్రాస్ రోడ్ సమీపంలో ముందు వెళ్తున్న ఐచర్ లారీ సడన్ బ్రేక్ వేయడంతో వెనకాల వస్తున్న ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో బస్సులోని ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయినట్లు తెలిపారు.





## కరుణించమ్మ ముత్యాలమ్మతల్లి

### ఆలయ ఈవో కొమ్మలపూడి నవీన్‌కుమార్, ఆలయ చైర్మన్ దశరథ రామిరెడ్డి

### ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు – భారీగా తరలివచ్చిన భక్తులు

గూడూరు (సింధూర దర్శిని) 7 జూన్ నెల్లూరు జిల్లా ; చిల్లకూరు మండల పరిధిలోని తూర్పు కనుపూరు గ్రామంలో స్వయంభుగా వెలసి నిత్యం పూజలు అందుకుంటున్న ముత్యాలమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారికి ఆలయ ఈవో కొమ్మలపూడి నవీన్ కుమార్, ఆలయ చైర్మన్ చిల్లకూరు దశరథరామిరెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుండి భారీగా భక్తులు తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించి , అమ్మవారిని దర్శించుకొని, మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రతి ఒక్కరి జీవితంలో యోగ ఒక సాధనం కావాలి

### జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు



తిరుపతి (సింధూర దర్శిని) 7 జూన్ తిరుపతి జిల్లా ; యోగా అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదు, ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాల్సిన నిత్య సాధనశీ కావాలి అని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఎస్ వి.జూపార్క్ నందు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర – 2026 కార్యక్రమములో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, డిఆర్ఓ నరసింహులు, హ్యాండ్ క్రాఫ్ట్ చైర్మెన్ పసుపులేటి హరి ప్రసాద్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ మంత్రి పరసారత్నం, ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ మునిరత్నం, బిజెపి అధికారి ప్రతినిధి జల్లి మధుసూదన్, బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**యోగ అనేది నిత్య సాధనం**

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగా అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదు, ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాల్సిన నిత్య సాధనశీ అన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర--2026 కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి అని తెలిపారు. జూన్ 7వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు అన్ని సచివాలయాలు, మండలాలు, డివిజన్లు మరియు జిల్లా స్థాయిలలో విస్తృతంగా యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలు, జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ సూచనల మేరకు జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో కూడా ప్రత్యేక యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జూన్ 7 న ఎస్ వి జూ పార్క్ నందు ఆదివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. జూన్ 12 న చారిత్రాత్మకమైన చంద్రగిరి కోట నందు మరో ప్రత్యేక యోగా ఆంధ్ర కార్యక్రమం ఉంటుందన్నారు. గ్రామ, సచివాలయ, మండల, డివిజన్ మరియు జిల్లా స్థాయిలలో ప్రతిరోజూ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ కోసం జిల్లాలో సుమారు 200 మంది మాస్టర్ ట్రైనర్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, యోగా గురువులు మరియు ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యోగా గురువు చెప్పిన విధంగా ఆసనాలను ఆసక్తిగా వింటూ ప్రజలు, అధికారులు, యువత మహిళలు ఆసనాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ నరసింహులు, తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, తుడా సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, ప్రజలు, జిల్లా అధికారులు, విద్యార్థులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## యోగతో సమతుల్యత, ప్రశాంతత, ఆత్మ విశ్వాసం సాధ్యం : టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర

### టీటీడీ యోగ – ఆరోగ్యానంద కార్యక్రమానికి ఘన శ్రీకారం

### జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోత్సవానికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు





తిరుపతి సింధూరదర్శిని: యోగ సాధన ద్వారా వ్యక్తి జీవితంలో సమతుల్యత, ప్రశాంతత, ఆత్మవిశ్వా సం పెంపొందుతాయని టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర తెలిపారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం (జూన్ 21) సందర్భంగా టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "యోగ-- టీటీడీ ఆరోగ్యానంద" కార్యక్రమాన్ని ఆదివారం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, జూన్ 7 నుంచి 21 వరకు టీటీడీ ఉద్యోగులందరూ క్రమం తప్పకుండా యోగ సాధనలో పాల్గొనాలని సూచించారు. యోగాభ్యాసం వల్ల ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై కూడా సానుకూల ప్రభావం ఉంటుందన్నారు. ప్రారంభంలో యోగ కొంత కష్టంగా అనిపించినప్పటికీ, నిరంతర సాధన ద్వారా శరీరం, మనస్సుపై సంపూర్ణ నియంత్రణ సాధించవచ్చని చెప్పారు. యోగతో శారీరక దృఢత్వం, మానసిక వికాసం, అంతర్గత చైతన్యం పెంపొందుతాయని వివరించారు.

**మానసిక ఒత్తిడికి యోగానే ఉత్తమ పరిష్కారం : అడిషనల్ ఈవో సిహెచ్. వెంకయ్య చౌదరి**

నేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడులు, వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కోవడానికి యోగ సాధన అత్యంత అవసరమని అడిషనల్ ఈవో సిహెచ్. వెంకయ్య చౌదరి అన్నారు. యోగ ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, భావోద్వేగ నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. భయం, ఆందోళన, ఉద్వేగాల వంటి ప్రతికూల భావోద్వేగాలను అధిగమించి మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు యోగ ఒక అద్భుతమైన సాధనమని పేర్కొన్నారు. స్వామి వివేకానందుడు, గౌతమ బుద్ధుడు వంటి మహనీయులు సైతం యోగ ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పారని గుర్తు చేశారు.

**ఆధ్యాత్మికతకు యోగ వారధి : జేఈవో డా. ఎ. శరత్**

యోగ అనేది కేవలం ఆరోగ్య సాధన మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక వికాసానికి మార్గదర్శకమని టీటీడీ జేఈవో డా. ఎ. శరత్ అన్నారు. టీటీడీ ఈవో ఆదేశాల మేరకు జూన్ 20 వరకు యోగా ప్రామాణిక విధానాల ప్రకారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఉద్యోగి ప్రతిరోజూ ఉదయం జరిగే యోగాభ్యాసంలో పాల్గొనాలని కోరారు. యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 18, 19, 20 తేదీలలో ఉద్యోగులకు యోగ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జూన్ 21న టీటీడీ పరిపాలనా భవనంలోని పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అంతకు ముందు టీటీడీ పరిపాలనా భవనం, ఎస్వీ ఆయుర్వేద కళాశాల, స్విమ్స్, బర్డ్, శ్వేత భవనం, ఎస్వీ సంగీత కళాశాల, శ్రీ గోవింద రాజస్వామి ఆలయం తదితర కేంద్రాలలో ఉద్యోగులు, విద్యార్థులు, సిబ్బంది గంటపాటు యోగాసనాలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీగా మహతి కళాక్షేత్రానికి చేరుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు. మహతి కళాక్షేత్రంలో ఎస్వీబీసీ రూపొందించిన యోగాపై ప్రత్యేక ఆడియో–విజువల్ ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం యోగా మాస్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలు, వివిధ యోగాసనాల ప్రదర్శన నిర్వహించారు. ప్రత్యేక పూజలు, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణం లో కొనసాగింది. టిటిడి ఆలయాల్లోని వివిధ ప్రాంతాల్లో టిటిడి ఆరోగ్యానంద ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్వీ డబ్ల్యూ కళాశాల తెలుగు విభాగాధిపతి డా. కృష్ణవేణి వ్యాఖ్యాతగా వ్యవహరించగా, టీటీడీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీవీఎస్వో కె.వి. మురళీకృష్ణ, స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీ కుమార్, హెచ్‌డీపీపీ ఇన్‌చార్జ్ కార్యదర్శి డా. మేడసాని మోహన్, డిప్యూటీ ఈవోలు ఆనందరాజు, గోవిందరాజన్, శివప్రసాద్, సెల్వం, సీఎంవో కుసుమకుమారి, వీజీవో గిరిధర్, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, శ్రీవారి సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాపట్ల మున్సిపల్ కమిషనర్‌గా హాసిని బాధ్యతలు స్వీకరణ



బాపట్ల, సింధూరదర్శిని: బాపట్ల మున్సిపల్ కమిషనర్‌గా హాసిని ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హాసిని మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తానని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం మున్సిపల్ శాఖ అధికారులతో సమావేశమై పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా తదితర అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో ఆందోళన



అమరావతి,జూన్ 07 సింధూరదర్శిని: పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం ఇసప్పాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం నందు ఆదివారం అమ్మవారి కంకణం భక్తులకు కట్టే విషయంలో ఆలయ ఈవో మాధవి దేవి,చైర్మన్ శేఖర్ ఆలయ అర్చకుల మధ్య వివాదం జరిగింది. గతంలో సుదీర్ఘకాలంగా ఆలయ అర్చక కుటుంబం భక్తులకు కంకణాలను కట్టేది. ఈ కంకణ ధారణను నిలిపి వేస్తూ దేవాదాయ కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయ ఈవో,చైర్మన్ వేరే అర్చకుని ద్వారా కంకణం కట్టించే ప్రయత్నం చేయడంతో ఈ వివాదం ప్రారంభమైంది. సుదీర్ఘకాలంగా ఆచార, సాంప్రదాయాలతో తాము భక్తులకు కట్టే కంకణాన్ని నిలిపివేస్తూ ఈరోజు వేరే అర్చకుల ద్వారా కంకణాలను కట్టే ప్రయత్నం ఈవో,చైర్మన్ చేయడాన్ని తాము, భక్తులు అంగీకరించడం లేదని అర్చకులుఅన్నారు. అర్చకులు భక్తులతో మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా తమ గృహంలో తయారుచేసిన కంకణ దారాలను ఆదివారం ముందు రోజు అమ్మవారి ముందు ఉంచి విశేష పూజలను జరిపి అభిషేకార్చనలను నిర్వహించి, శాస్త్ర ప్రకారం భక్తులకు కంకణ ధారణ చేయడం జరిగేదని దాన్ని నిలిపివేసిన దేవాదాయ, ధర్మాదాయ శాఖ తిరిగి ఆదివారం అనధికారమైన అర్చకులను ప్రవేశపెట్టి కంకణ ధారణ చేయించడం సమంజసం కాదని అర్చకులుఅంటున్నారు. సదరు ఈ వివాదాన్ని ఆధ్యాత్మిక దృష్టితో ఉన్నతాధికారులు చొరవచూపి పరిష్కరించాలని అమ్మవారి భక్తులు కోరుతున్నారు.


## గో సంరక్షణ, సమస్యల పరిష్కారానికి దేవాదాయ శాఖ సహకారం: మంత్రి హామీ



వినుకొండ సింధూరదర్శిని: గో సంరక్షణ, పరిరక్షణ వీధులలో తిరిగే గోవుల సమస్య, గోశాలల నిర్వహణ నిర్వాహకులకు ప్రోత్సాహం, దేవాలయశాఖ ద్వారా చేయదగు పరిష్కారాలు, దేవాలయాలు నిర్వహిస్తున్న గోశాల సమస్యలు తదితర అంశాల గురించి రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ పారా లక్ష్మయ్య మరియు విశ్వహిందూ పరిషత్‌జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్ రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి సమస్యలు వివరించి, పరిష్కారానికి మంత్రి సహకారాన్ని అభ్యర్థించడం జరిగింది. సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని మంత్రివర్యులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. డాక్టర్ పారా లక్ష్మయ్య, భాగవతుల రవికుమార్‌తో పాటు రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ రిజిస్టార్ డాక్టర్ రమణ, దక్షిణ మధ్య క్షేత్ర గో సంరక్ష విభాగ ప్రచారక్, రామారావు, ఆంధ్రప్రదేశ్ క్షేత్ర గోప్రచారక్ రామ్‌జి పాల్గొన్నారు.

## దీక్షూచి పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం

వినుకొండ సింధూరదర్శిని: వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలం ముప్పాళ్ళ గ్రామంలో 'దీక్షూచి పబ్లిక్ స్కూల్' ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మరియు విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత శ్రీ లావు రత్తయ్య పాల్గొని, పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆధునిక విద్యా విధానాలను అందిస్తూ విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. 'దీక్షూచి పబ్లిక్ స్కూల్' కమిటీ శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కొండవీడు కోటలో బయల్పడిన మరో శాసనం



ఫిరంగిపురం సింధూరదర్శిని:
ఆదివారం అనగా 7- 6- 2026 న కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ మరి కొంతమంది బృందంతో కలిసి రుద్రపాద శిఖరాన్ని అధిరోహించడం జరిగింది. కొండవీడు కోట 42 కొండల సమాహారం. ఈ కొండలలో అతి ఎత్తైనది రుద్రపాద శిఖరం. దానిని ముస్లింల పాలన తరువాత ఆదం షఫీ బోడు అని కూడా పిలుస్తున్నారు. ఈ పర్వత శిఖరానికి హిందువులతో పాటు ముస్లిములు కూడా విరివిగా వెళ్లి అక్కడ పూజలు నిర్వహించి వస్తూ ఉంటారు. ఇటీవల కాలంలో ముఖ్యంగా ముస్లింలు ఆ పైన ఒక చిన్న దర్గా లాంటిది ఉన్నది,అక్కడ వారు పూజలు నిర్వహించుకొని మొక్కులు చెల్లించుకొని రావడం ఆనవాయితీగా వస్తూ ఉన్నది. ఈ పర్వతంపై రుద్రపాదం తో పాటు రెండు దేవాలయాలు ఉన్నాయి ఇవి రెండూ కూడా శివాలయాలు. ఇవి క్రీస్తుశకం 14,15 శతాబ్దల కాలంలో అంటే రెడ్డి రాజుల కాలంలో నిర్మించబడ్డాయి. ఈ రెండు శివాలయాలు శిథిలమయ్యాయి. వీటిని అసాంఘిక శక్తులు మూలాల కంట తవ్వి శిథిలమయ్యే విధంగా పాడు చేశారు. ఇందులో ఒక శివాలయం పూర్తిగా ధ్వంసమై కేవలం గర్భగుడి మాత్రమే మిగిలి ఉంది. గర్భగుడి ముందు ద్వార పాలకుల్లో ఒక ద్వారపాలకుని స్తంభం పైన అది కూడా సగం విరిగిపోయి ఉన్నది. ఆ స్థంభం మీద శాసనం రాసి ఉన్నది. శాసన పాఠాన్ని కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి కొంత చదివి, తరువాత పూర్తి వివరాల కోసం డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ మైసూర్, శ్రీమునిరత్నం రెడ్డి గారికి పంపించి సవివరంగా విషయాలు తెలుసుకోవడం జరిగింది. మనకు ప్రస్తుతం లభ్యమైన విరిగిపడి ఉన్న స్తంభ శాసనం లో శ్రీ మునిరత్నం రెడ్డి గారి ప్రకారం, శాసన పాఠం ఈ విధంగా ఉంది. "భట్లకు నాలుగు వృత్తులు, విరూపాక్ష దీక్షితులకు రెండువృతులు ధారవోసి ఇచ్చినట్లుగా ఉన్నది, అదేవిధంగా శ్రీ కైలాస శివాయ నమః అని ఉన్నది. ఈ శాసనాన్ని రాసినది శ్రీశ్రీశ్రీ పర్వతం ఔభళ పంచారాములు" అని ఉన్నది అంటే ఈ శాసనం దాన శాసనం అని దానంలో వృత్తులు అంటే భాగాలు పండితులకు అర్చకులకు ఆ రోజుల్లో దానం మొత్తాన్ని కొన్ని భాగాలుగా విభజించి కొన్ని కొన్ని భాగాలను ఒక్కొక్క పండితునికి లేదా ఒక అర్చకునికి ఇవ్వడం ఆనవాయితీగా మనము అనేక శాసనాల్లో ముఖ్యంగా రెడ్డి రాజుల శాసనాల్లో ఈ వృత్తులుగా విభజించడం చాలా గమనించాం అని కమిటీ కన్వీనర్ పేర్కొన్నాడు. ఈ శాసన కాలాన్ని పరిశీలిస్తే క్రీస్తు శకం 14, 15 శతాబ్దాల కాలంలో ఇది జారీచేసిన నట్లు కనిపిస్తున్నది. శాసనాన్ని రెడ్డిరాజులలో అనవేమారెడ్డి లేదా పెదకోమటి వేమారెడ్డి జారీ చేసినట్లు తెలుస్తుంది. ఎందుకంటే ప్రక్కనే బొల్లుమోర వెంకటేశ్వర స్వామి ఆలయం ఉన్నది. ఈ బొల్లుమోర వెంకటేశ్వర స్వామి బోడు, రుద్రపాదం రెండును ప్రక్క ప్రక్కనే ఉన్నాయి. బొల్లుమోర వెంకటేశ్వర స్వామికి పెద్ద కోమటి వేమారెడ్డి అనేక దానాలు, జే గంటలు వెంకటేశ్వర స్వామికి సమర్పించినట్లు కొండవీటి కైఫియత్తు ప్రకారము తెలుస్తుంది. ముఖ్యంగా అనవేమా రెడ్డి, "షట్ కాల శివపూజా దురంధరుడు" అంటే రోజులో ఆరుసార్లు శివ పూజలు చేసే వాడు అని అర్థం. అంతేకాకుండా అనవేమారెడ్డి కాలంలో పంచారామాలను బాగు చేయించి అక్కడ ధూపదీప నైవేద్యములు నిత్యం జరిగేటట్టు ఆజ్ఞలు జారీ చేసినట్లు మనకు శాసనాలు చెబుతున్నాయి. అయితే శాసన మొదటి భాగాన్ని పరిశీలిస్తే గాని ఖచ్చితంగా ఈ శాసనం ఏ సంవత్సరంలో జారీ చేసింది, ఏ రాజు జారీ చేసింది అని చెప్పటానికి వీలుంటుందని పురావస్తు శాఖవారు అభిప్రాయపడు తున్నారు. అయితే శాసనలిపి మాత్రము రెడ్డి రాజుల కాలానికి చెందినదని వారి ఇతర శాసనాలను పరిశీలిస్తే, ఈ లిపి రెడ్డి రాజులలిపి అని అర్థమవుతుందని పురావస్తు శాఖ వారి అభిప్రాయం. కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి స్థానికులు కొండెబోయిన వెంకటేశ్వర్లు మరియు గుంటూరు కు చెందిన మందాల నాగవర్ధన్ రెడ్డి మరియు వారి మిత్రులతో కలిసి రుద్రపాద శిఖరానికి వెళ్లి సదరు శాసనాన్ని పరిశీలించి శాసనాన్ని కాపీ తీసుకొని వాటిని కొంతవరకు చదివి తరువాత పురావస్తు శాఖ వారికి పంపించడం జరిగింది. ఈరోజు ఉదయం 5:30 నిమిషాలకు బయలుదేరి 7 గంటలకు చేరుకొని సదరు శాసనాన్ని పరిశీలించి కాపీ చేసుకుని రావడం జరిగింది. కొండవీడు కోటలో ఇలా అనామకంగా పడి ఉన్న శాసనాలు కో కొల్లలని, వాటన్నింటినీ పరిశీలించవలసిన అవసరం ఉందని, ముఖ్యంగా పురావస్తు శాఖ వారు ఈ శాసనాలను పరిశీలించుటకు ఒక బృందాన్ని పంపించి ఆ బృందం ద్వారా సదరు శాసనాల లిపులను కాపీ చేయించ వలెనని తద్వారా వెలుగులోకి రాని కొండవీడుకోట చరిత్ర బాహ్య ప్రపంచానికి మరియు భవిష్యత్తు తరాలకు తెలియడానికి అవకాశం ఉందని కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఒక ప్రకటనలో కోరాడు. తాను గతంలో అంటే 2024 సంవత్సరంలో కొండవీడు కోటలో ఐదు అజ్ఞాత శాసనాలను వెలుగులోకి తీసుకొచ్చానని అందులో ఒకటి పెద్దకోమటి వేమారెడ్డి కాలపు శాసనమని తెలియజేశారు.

# సముద్రాల పట్ల దృక్పథం మారాలి




బాపట్ల : సింధూరదర్శిని:
సముద్రాల పట్ల మన దృక్పథం మారాలి. ఇప్పటివరకు వాటిని మనం దోచుకోవడానికి ఒక అంతులేని నిల్వగా మరియు మన వ్యర్థాల కోసం ఒక అంతులేని మురుగు కాలువగా పరిగణించాము. ఈ దృక్పథం వల్ల మానవ మనుగడకే ముప్పు ఏర్పడుతున్నది. సోమవారం 'ప్రపంచ సాగర దినోత్సవం' సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆదివారం ఎస్ సీ ఈ ఆర్ టి ఆచార్యులు ఉప్పాల శివలక్ష్మి ఎస్ ఎం జి ఉన్నత పాఠశాలలో కరపత్రాలను విడుదల చేసి ప్రసంగించారు. సముద్రాలపై మన జీవితాలు ఎంతగా ఆధారపడి ఉన్నామో ముందుగా గుర్తించాలి. అది భూమి యొక్క ప్రాథమిక జీవనాధార వ్యవస్థ. మనం పీల్చే ప్రతి రెండవ శ్వాస సముద్రం నుండే ఉత్పత్తి అవుతుంది. సముద్ర జీవులు కిరణజన్య సంయోగక్రియ ద్వారా ప్రపంచంలోని ఆక్సిజన్‌లో సుమారు 50% నుండి 80% వరకు ఉత్పత్తి చేస్తాయి అవి భారీ ఉష్ణ నిరోధకంగా పనిచేస్తాయి. మానవులు ఉత్పత్తి చేసే కార్బన్ డయాక్సైడ్‌లో మూడింట ఒక వంతును బంధిస్తాయి. ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు మాట్లాడుతూ కోట్లాది మంది ప్రజలు తమ జీవనోపాధి కోసం తీరప్రాంత పర్యావరణ వ్యవస్థలపై ఆధారపడి ఉన్నారని చెప్పారు. మనం సముద్రానికి హాని చేసినప్పుడు, మనం పీల్చే గాలిని, మన సమాజాలను స్థిరపరిచే వాతావరణాన్ని, మరియు మనకు ఆహారం అందించే వ్యవస్థలను నేరుగా దెబ్బతీస్తాము. అతిగా చేపలు పట్టడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న చేపల నిల్వల్లో దాదాపు మూడింట ఒక వంతు పతనం అంచుకు చేరుకున్నాయి, ఇది సంక్లిష్టమైన సముద్ర ఆహారపు గొలుసులను దెబ్బతీస్తోంది. అదే సమయంలో, భూమిపై మన చెడు అలవాట్లు సముద్రంలోకి విస్తరించి వాటిని కలుషితం చేస్తున్నాయి. మానవాళి మనుగడ కోసం సముద్రాలనుపరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేవరకొండ ప్రసాదరావు, సమగ్ర శిక్ష ఏపీఎం బిల్లా మోజస్, నాయకులు గురజాల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏపిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శిగా వినుకొండ విశ్వ సాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవల్లి పావని



వినుకొండ సింధూరదర్శిని: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘస్థాపకులను స్మరించుకుంటూ సంఘ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. గత 42 సంవత్సరాలుగా ఈ సంఘం ద్వారా ఎన్నో బ్రాహ్మణ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఉచిత ఉపనయనాలు, ఉద్యోగ మేళా, సేవా కార్యక్రమాలు బ్రాహ్మణ సమాజ శ్రేయస్సుకి ఈ సంఘం ఎంతగానో కృషి చేస్తుందని దీని వ్యవస్థాపకులు బలమైన నిర్ణయంతో ఈ సంస్థను స్థాపించడం జరిగిందని ఇంత సుదీర్ఘ చరిత్ర కలిగిన సంఘం దేశంలో ఇదే ప్రథమమని. ఈ సందర్భంగా వినుకొండ విశ్వ సాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి శ్రీవల్లి పావనిని ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య మహిళా వింగ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా కమిటీ లో నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు శ్రీకోనూరు సతీష్ శర్మ, అడ్వైజరి కమిటీ చైర్మన్ శ్రీ సత్యవాడ దుర్గాప్రసాద్, జనరల్ సెక్రెటరీ శ్రీ హెచ్. కె. మనోహర్, కోశాధికారి పులిపాక ప్రసాదులు. గతంలో సమాఖ్య చే నిర్వహింపబడిన ఉద్యోగమేళాలో వీరు చేసిన సేవలను గుర్తిస్తూ వీరిని నియమించటం జరిగింది.



# మెదడు క్షీణిస్తే..డిమెన్షియా

వృద్ధుల్లో మతిమరుపు సహజమే అని సరిపెట్టుకుంటాం. కానీ కుటుంబ సభ్యులనే గుర్తుపట్టలేనంత మతి మరుపొస్తే ఆ పరిస్థితిని తీవ్రంగానే పరిగణించాలి. మెదడు క్షీణతకు సంకేతాలైన ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్య చికిత్సనందిస్తే వృద్ధుల జీవితం మెరుగవుతుందం టున్నారు కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్. జయదీప్ రే చౌదరి.

ఓ బామ్మ తన చిన్ననాటి సంగతులను మనవళ్లకు కళ్లకు కట్టినట్టు చెబుతుంది. కానీ తన మనవళ్ల పేర్లేమిటో చెప్పమంటే మాత్రం గుర్తు రావు. ఇది ఓ బామ్మ కథ! మరో ఇంట్లో ఓ తాతయ్య తన కుటుంబ సభ్యులందరినీ పరాయి వాళ్లుగా భావిస్తూ ఉంటాడు. ఇలా ంటి వృద్ధులు మనకు కొన్ని కుటుం బాల్లో కనిపిస్తూ ఉంటారు. వయసైపోయింది.. అందుకే జ్ఞాపకశక్తి తగ్గిపోయింది. ఏం చేస్తాం? అంటూ వాళ్ల మతి మరుపుని సాను భూతితో భరిస్తుంటాం. కానీ ఇలాంటి వృద్ధులకు కావాల్సింది సాను భూతి కాదు. తక్షణ వైద్యం. పెరిగే వయసుతోపాటు జ్ఞాపకశక్తి తగ్గే మాట నిజమే అయినా సాధారణ జీవితాన్ని గడపలేనం తగా మతి మరుపు బాధిస్తుంటే.. దాన్ని డిమెన్ని యాగా భావించాలి. మతిమరుపు ప్రధాన లక్షణం గా వృద్ధులను బాధించే డిమెన్షియాకు ఎన్నో కార ణాలున్నాయి. అయితే ఈ రుగ్మతను ప్రారంభదశ లోనే గుర్తించి తగిన చికిత్సతో మూల కారణాన్ని సరిదిద్దగలిగితే మతిమరుపునునయం చేయవచ్చు.

**మతిమరుపు ఓ సంకేతం..**

వయసు పెరిగేకొద్దీ మెదడు కణాలైన న్యూరాన్ల సంఖ్య తగ్గుతుంది. వాటి మధ్య సమాచార ప్రసారం మందగిస్తుంది. ఈ స్థితి 60-65ఏళ్ల వయసు నుంచే మొదలవుతుంది. కాబట్టే ఈ వయసు పెద్దల్లో మతిమరుపు లక్షణాలు స్పష్టంగా కనిపిస్తుంటాయి. అలాగే పెరిగే వయసుతో సమానంగా విషపూరిత రసాయనాలు మెదడు కణాలమీదే పేరుకుంటూ ఉంటాయి. ఈ టాక్సిక్ కెమికల్స్ బయటి నుంచి వచ్చినవి కావు. మన శరీరంలో ఉండే ప్రొటీన్లే. వయసు పైబడటం, ఒత్తిడి, ఇతర అనారోగ్యాలు, వాతావరణ మార్పుల ఫలితంగా ఈ ప్రొటీన్లు అసహజ ప్రొటీన్లుగా మారి మెదడు కణాల మీద డిపాజిట్ అవుతాయి. ఇవి మెదడు కణాలను క్రమేపీ నిర్వీర్యం చేస్తాయి. ఎక్కువ శాతం మెదడు కణాల క్షీణత ఈ అబ్‌నార్మల్ ప్రొటీ న్ కారణంగానే జరుగుతుం టుంది. మెదడు క్షీణత మరింత ముదిరి పోకుండా నియంత్రించగల వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. క్షీణించిన జ్ఞాపకశక్తిని పునరుద్ధరిం చలేకపోయినా మెదడులోని న్యూరాన్లు మరింత తగ్గిపోకుండా ఆపే వీలుంది. ఈ దశను నిర్లక్ష్యం చేసి వృద్ధులను అలాగే వదిలేస్తే వాళ్ల మెదడు పూర్తిగా క్షీణించి మిగ తా శరీర అవయవాలు, జీవక్రియల మీద కూడా నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంది.

**మెదడు క్షీణత వ్యాధులు..**

మతిమరుపును వైద్య పరిభాషలో 'డిమెన్షియా' అంటారు. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు, దెబ్బలు కారణంగా నిర్ణయాలు తీసుకోవడానికి, ఆలోచించడానిక్కి,పకం పెట్టుకోవడానికి, మాట్లాడటానికి తోడ్పడే మెదడులోని ప్రదేశాలు దెబ్బతింటే డిమెన్షియా తలెత్తుతుంది. అధికశాతం డిమెన్షియా తలెత్తడానికి ప్రధాన మైన వ్యాధి 'అల్జీమర్స్'. డిమెన్షియా సంబంధిత వ్యాధుల్లో 50 శాతం ఈ కోవకు చెందినవే! డిమెన్షియా లక్షణాలు స్వల్ప మతిమరుపుతో మొదలై క్రమేపీ తీవ్రమవుతాయి. సాధారణంగా కొద్ది సమయం ముందు జరిగిన సంభాషణలు, వ్యక్తుల పేర్లు గుర్తు తెచ్చుకోలేక పోవడంలో ఇబ్బందితో ఈ వ్యాధి మొదలవు తుంది. క్రమంగా మాట్లాడటంలో, నిర్ణయాలు తీసుకోవడంలో సమస్యలు, ప్రవర్తనలో స్పష్టమైన మార్పులు, నడవడానికి, పదార్థాలు మింగటానికి ఇబ్బంది పడటం కూడా జరుగుతుంది. ఈ లక్షణాల తీవ్రత, తేడాలను బట్టి డిమెన్షియా కారక వ్యాధులను పలు రకాలుగా వర్గీకరించవచ్చు.

**న్యూరాన్ల క్షీణత వల్ల..:** అల్జీమర్స్, పార్కిన్సన్, హంటింగ్టన్ డిసీజ్, కొన్ని రకాల మల్టిపుల్ స్కిరోసిసలు.

**నాడీ సంబంధ రుగ్మతల వల్ల:** పదే పదే పక్ష వాతం వచ్చి మెదడులో రక్త ప్రసారం ఆగిపోయి మెదడు పూర్తిగా క్షీణించి పనిచేయకుండాపోయే మల్టిఇన్‌ఫార్క్‌ట్ డిమెన్షియా.

**ప్రమాదాల ఫలితంగా:** ప్రమాదంలో తల ముందు భాగానికి దెబ్బ తగలటం మూలంగా వచ్చే ఫ్రాంటోటెంపొరల్ డిమెన్షియా.

నాడీ వ్యవస్థ ఇన్‌ఫెక్షన్లకు గురైనపుడు: మెనింగ్జయిటిస్, హెచ్ఐవి.

మెదడులో చోటుచేసుకునే మార్పుల వల్ల హైపోథైరాయిడ్, హైపోగ్లైసీ మియా (రక్తంలో చక్కెర తగ్గటం), విటమిన్ బి12 లోపం.

**మిక్స్‌డ్ డిమెన్షియా:** కొన్ని సందర్భాల్లో ఒకే వ్యక్తిలో రెండు రకాల డిమెన్షియాలు కలిసి కూడా ఉండొచ్చు.

**ఏదీ అంతగా జ్ఞాపకం ఉండదు..**

ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులకు కూడా మతిమరుపు లక్షణం ఉంటుంది. అయితే అది తాత్కాలికమే! కొద్దిసేపటికి ప్రయత్నపూర్వకంగా గుర్తు తెచ్చుకోగలుగుతారు. కానీ డిమెన్షియా రోగుల్లో మతిమరుపు ఇందుకు పూర్తి భిన్నంగా ఉంటుంది. సంవత్సరాల తరబడి ఉంటున్న ఇంట్లో బాత్‌రూమ్ ఎక్కడుందో మర్చిపోతారు. ఆ ప్రదేశానికి సంబ ంధించిన జ్ఞాపకం వాళ్ల మెదడులో చెరిగిపోవటమే ఇందుకు కారణం. డిమెన్షియా రోగుల చేత ఇష్టం లేని పని చేయిస్తే వాళ్లు తేలికగా భావోద్వేగానికి లోనవుతారు లేదా విపరీతమైన కోపం తెచ్చుకుంటారు.

**డిమెన్షియా డయాగ్నసిస్**

మతిమరుపు లక్షణాలను తొలి దశలోనే గుర్తిస్తే వ్యాధిని నియంత్రిం చవచ్చు. ఈ వ్యాధి తీవ్రత, రకాన్ని గుర్తించడం కోసం వైద్యులు కొన్ని పరీక్షలను సూచిస్తారు. అవి.. ముందుగా రోగులు, వారి కుటుంబ సభ్యుల ద్వారా వీలైనంత సమాచారాన్ని సేకరిస్తారు. విటమిన్ బి12, థైరాయిడ్ లోపాలు, మధుమేహం, పక్షవాతం, మెదడులో రక్తం గడ్డలు, ట్యూమర్లు, ఇతరత్రా ఇన్‌ఫెక్షన్లను తెలుసుకోవటం కోసం రక్త పరీక్షలు, స్కానింగ్‌ను వైద్యులు సూచిస్తారు. మెమొరీ క్లినిక్‌లో మెమొరీ ఇవాల్యుయేషన్ పరీక్ష (జ్ఞాపకశక్తి సామర్థ్యాన్ని అంచనా వేయటం కోసం కొన్ని ప్రశ్నలతో కూడిన పరీక్ష ఇది). ఈ పరీక్ష రిపోర్ట్ ఆధారంగా మతిమరుపు స్థాయి తెలుసుకుంటారు.

**ఎంతో ఆప్యాయంగా మెలగాలి..**

డిమెన్షియా రోగులకు నోటి మందులతోపాటు స్కిన్ ప్యాచెస్ కూడా ఇస్తారు. వీటితోపాటు ఫంక్షనల్ రిహాబిలిటేషన్ ఎంతో అవసరం. డిమెన్షియాకు మూల కారణాన్ని సరిదిద్దే వీలుంటే మందులు లేదా సర్జరీతో పరిస్థితి చక్కబడవచ్చు. అయితే సరిదిద్దలేని వ్యాధులు, ఇన్‌ఫెక్షన్ల కారణంగా వచ్చిన డిమెన్షియాను పూర్తిగా నయం చేయడం కష్టం. ఈ రకం డిమెన్షియాలకు అందించే చికిత్స వల్ల మెదడు క్షీణతను పూర్తిగా సరిదిద్దలేం. డిమెన్షియా నియంత్రణకు ఫంక్షనల్ రిహాబిలి టేషన్ ప్రధానమైనది. అంటే.. డిమెన్షియా వృద్ధులతో ఎక్కువగా మాట్లాడాలి. వాళ్ల ఆసక్తిని బట్టి ఆటల్లో పాల్గొనేలా చేయాలి. వారితో ఆప్యాయంగా మెలగాలి. వారితో సహనంగా మసలుకోవాలి. ఇలాంటి వాతావరణం ఇంట్లో లోపిస్తే ఈ వ్యాధిగ్రస్తులు మరింత ఇరిటేట్ అయిపోతారు.

**అభిరుచే అసలైన ఔషధం**

డిమెన్షియా వృద్ధుల్లోనే రావాలని లేదు. 40 ఏళ్ల వయస్కులు కూడా డిమెన్షియా బారిన పడొచ్చు. కాబట్టి నడి వయసు నుంచే క్రమం తప్పక వ్యాయామం చేయాలి. సమతుల్య ఆహారం తీసుకో వాలి. ముఖ్యంగా మెదడులోని వేర్వేరు ప్రదేశాలను ప్రేరేపించి మెదడు చురుకుదనం పెంచే కొత్త అలవాట్లకు జీవితంలో చోటు కల్పించాలి. మల్టిపుల్ హాబీలు.. అంటే పెయింటింగ్, రచనలు, పాడటం.. ఇలా ఎక్కువ అభిరుచులు కలిగినవాళ్ల లో డిమెన్షియా చాలా లేటు వయసులో వస్తున్నట్టు పరిశోధనల ద్వారా నిరూపణ అయింది. కాబట్టి నడి వయసు నుంచే ఈ ప్రయత్నాలు మొదలుపెట్టాలి. పెయింటింగ్, కుట్లు, అల్లికలు, సంగీతం నేర్చుకోవటం, పాటలు పాడటం, డాన్స్, వ్యాయామం.. ఇలా అంతకుముందు పరిచయం లేని కొత్త హాబీని ఏర్పరుచుకోవాలి.

**కొత్త భాష నేర్చుకోవాలి**

రెండు మూడు విభిన్న భాషల్లో మాట్లాడితే 60 ఏళ్ల వయసులో రావాల్సిన డిమెన్షియా ఐదేళ్లు లేటుగా 65 ఏళ్లలో వస్తున్నట్టు పరిశోధనలో తేలింది.

మెదడును ప్రేరేపించే పజిల్స్, మేజెసలాంటి మెమొరీ గేమ్స్ ఆడాలి

తరచుగా విహారయాత్రలకు వెళ్తుండాలి.

చేసే పని, తీసుకునే ఆహారం, నిద్ర సమంగా ఉండేలా చూసుకోవాలి.

ఈ జాగ్రత్తలు తీసుకోగలిగితే డిమెన్షియాను లేటు వయసుకి నెట్టేయొచ్చు

**అల్జీమర్స్ కూడా అంతే..**

మిగతా డిమెన్షియాలలోలాగే అల్జీమర్స్ డిసీజ్‌లో కూడా మెదడు కణాలు నిర్వీర్యం అవుతాయి. నాడీ సంబంధ రుగ్మత ఫలితంగా తలెత్తే అల్జీమర్స్‌లో కొద్ది కాల వ్యవధిలోనే మెదడు కణాలు వేగంగా క్షీణించి నశిస్తాయి. ఫలితంగా మెదడు కుంచించుకుపోయి న్యూరాన్లు, వాటి మధ్య కనెక్షన్లు కుదించుకుపోతాయి.

**లక్షణాలు :**

ఒకే ప్రశ్నను పదే పదే అడగటం లేదా చెప్పిందే పదే పదే చెప్పటం.

వ్యక్తిగత వస్తువులను, వాటిని ఉంచిన ప్రదేశాలను మర్చిపోవటం.

బాగా తెలిసిన దారులు, వ్యక్తులను మర్చిపోవటం.

మాట్లాడేటప్పుడు పదాల కోసం వెతుక్కోవటం.

**చికిత్స:**


అల్జీమర్స్ వ్యాధికి చికిత్స లేదు. క్షీణించిన మెదడును తిరిగి సాధారణ స్థితికి తీసుకురాలేం కాబట్టి ఈ వ్యాధిగ్రస్తులు తమ రోజువారీ జీవితాన్ని మెరుగ్గా జీవించేందుకు తోడ్పడే చికిత్సను వైద్యులు అందించగలుగుతారు. వ్యాధి లక్షణాలను తగ్గించే మందులను సూచించటంతోపాటు సపోర్టివ్ గ్రూప్స్ లేదా సర్వీసెసలో వ్యాధిగ్రస్తులను చేర్చటం, వృద్ధుల కోసం ఉద్దేశించిన అడల్ట్ డే కేర్‌లో ఉంచేలా రోగి కుటుంబ సభ్యులకు వైద్యులు సూచిస్తారు. అల్జీమర్స్ రోగులకు ఫంక్షనల్ రిహాబిలిటేషన్ ఎంతో ఉపయోగపడుతుంది. ఇలాంటి సెంటర్ ఫర్ ఎల్డర్లీ ఫంక్షనల్ రిహాబిలిటేషన్ క్లినిక్‌ను హైదరాబాద్ డెక్కన్ చాప్టర్ నడుపుతోంది.

# టీమిండియా టీ20 కెప్టెన్సీ.. తొలిసారి స్పందించిన శ్రేయస్ అయ్యర్

-భారత టీ20 జట్టుకు కొత్త కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ నియామకం

-ఇదొక గొప్ప గౌరవమంటూ బీసీసీఐకి కృతజ్ఞతలు తెలిపిన అయ్యర్

-ర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు ఆసియా గేమ్స్‌కు అయ్యర్ సారథ్యం



భారత టీ20 క్రికెట్ జట్టుకు కొత్త కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ ఎంపికైన విషయం తెలిసిందే. ఈ కీలక బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన తొలిసారిగా స్పందించారు. రానున్న ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు 2026 ఆసియా గేమ్స్‌లోనూ టీమిండియాను అయ్యర్ నడిపించనున్నాడు. ముంబై టీ20 లీగ్‌లో ఓ మ్యాచ్ అనంతరం మాట్లాడిన అయ్యర్, తనపై నమ్మకం ఉంచిన బీసీసీఐకి కృతజ్ఞతలు తెలిపాడు. దేశానికి నాయకత్వం వహించే అవకాశం రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నాడు. "భారత్‌కు ప్రాతినిధ్యం వహించడమే ప్రత్యేకం. అలాంటిది ఇప్పుడు జట్టుకు నాయకత్వం వహించడం మరింత ఆనందాన్ని ఇస్తోంది. కేవలం పరుగులు చేయడమే కాకుండా, కెప్టెన్సీతో జట్టును విజయాల బాట పట్టించడం 'ఐసింగ్ ఆన్ ది కేక్' లాంటిది. ఇన్నేళ్లుగా నాపై అభిమానులు చూపిస్తున్న ప్రేమ, మద్దతుకు ఎప్పుడూ రుణపడి ఉంటాను" అని శ్రేయస్ అయ్యర్ వ్యాఖ్యానించాడు.

కెప్టెన్సీ మార్పుపై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వివరణ


మరోవైపు కెప్టెన్సీ మార్పుపై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ స్పష్టత ఇచ్చాడు. రాబోయే టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ నాయకత్వాన్ని సిద్ధం చేయాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించాడు. సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించడం తేలికైన నిర్ణయం కాదని అగార్కర్ అంగీకరించాడు. అయితే, జట్టు దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా ఈ మార్పు అవసరమైందని తెలిపాడు. "అన్ని ఫార్మాట్లలో శ్రేయస్ అయ్యర్ స్థిరంగా రాణిస్తున్నాడు. అతడిలో మంచి నాయకత్వ లక్షణాలు ఉన్నాయి. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని అతడికి సారథ్య బాధ్యతలు అప్పగించాం" అని అగార్కర్ పేర్కొన్నాడు. ఈ కొత్త బాధ్యతతో శ్రేయస్ అయ్యర్ ముందు పెద్ద సవాలు ఉంది. కెప్టెన్‌గా తనను తాను నిరూపించుకోవడంతో పాటు రాబోయే కీలక టోర్నమెంట్లలో జట్టును విజయపథంలో నడిపించాల్సిన గురుతర బాధ్యత అతడిపై ఉంది.

# భారత్‌పై ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు.. తగ్గుతున్న జననాల రేటుపై ఆందోళన

భారత్‌లో జననాల రేటు గణనీయంగా తగ్గుతోందన్న మస్క్ – మీడియా సంస్థ 'ఏఎఫ్ పోస్ట్' షేర్ చేసిన డేటాను ప్రస్తావిస్తూ మస్క్ 'ఎక్స్' పోస్ట్

ప్రతిస్థాపన స్థాయి 2.1 కంటే కిందకు పడిపోయిన జననాల రేటు – గత దశాబ్దంలో సంతానోత్పత్తి రేటు 2.3 నుంచి 1.9కి తగ్గుదల

విద్యా, పట్టణీకరణ పెరగడమే ప్రధాన కారణమని నిపుణుల విశ్లేషణ – భవిష్యత్తులో భారత జనాభా తగ్గుముఖం పట్టవచ్చని నివేదికల వెల్లడి







ప్రపంచ కుబేరుడు, స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ భారత్‌కు సంబంధించి చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. భారత్‌లో జననాల రేటు గణనీయంగా తగ్గుతోందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన ప్రతిస్థాపన స్థాయి (రీప్లేస్‌మెంట్ లెవెల్) కంటే కిందకు పడిపోయిందని ఆయన హైలైట్ చేశారు. ఈ అంశంపై మీడియా సంస్థ 'ఏఎఫ్ పోస్ట్' షేర్ చేసిన డేటాను ప్రస్తావిస్తూ మస్క్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "భారత్‌లో జననాల రేటు ప్రతిస్థాపన స్థాయి కంటే తగ్గింది. ముఖ్యంగా, బాగా చదువుకున్న వారిలో ఈ రేటు చాలా ఏళ్ల క్రితమే పడిపోయింది" అని తన పోస్టులో పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో తొలిసారిగా మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) ప్రతి మహిళకు 2.1 పిల్లలు అనే ప్రతిస్థాపన స్థాయి కంటే కిందకు పడిపోయిందని 'ఏఎఫ్ పోస్ట్' నివేదిక వెల్లడించింది. గత దశాబ్ద కాలంలోనే ఈ రేటు 2.3 నుంచి 1.9కి క్షీణించిందని తెలిపింది. ఢిల్లీలో అయితే ఈ రేటు 1.2కి పడిపోయిందని, ఇది ఫిన్‌లాండ్ కంటే కూడా తక్కువని నివేదిక పేర్కొంది. ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ (యూఎన్ఎఫ్‌పీఏ) విడుదల చేసిన 'స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్ట్ 2025' కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించింది. భారతదేశంలో సంతానోత్పత్తి రేటు 1.9గా నమోదైందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన 2.1 కంటే తక్కువ అని స్పష్టం చేసింది. సంతానోత్పత్తి రేటు ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో ప్రతి తరం మునుపటి తరం కంటే చిన్నదిగా మారి, దేశ జనాభా క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని నివేదిక విశ్లేషించింది. అయితే, జననాల రేటు తగ్గుతున్నప్పటికీ, 146 కోట్లకు పైగా జనాభాతో భారత్ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా కొనసాగుతోంది. 2023లో చైనాను అధిగమించి భారత్ ఈ స్థానానికి చేరుకుంది. విద్య, పట్టణీకరణ పెరగడం, మహిళలు ఉద్యోగాల్లో చేరడం, మారుతున్న కుటుంబ ప్రాధాన్యతలు వంటివి జననాల రేటు తగ్గడానికి ప్రధాన కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

మరోవైపు, దేశంలో ఇప్పటికీ సామాజిక, ఆర్థిక అసమానతలు, ప్రసూతి మరణాలు, లింగ వివక్ష వంటి సవాళ్లు ఉన్నాయని యూఎన్ఎఫ్‌పీఏ నివేదిక తెలిపింది.

# సత్యనారాయణ ... రేపు సిద్ధాంతంలో కలుద్దాం

ఆచంట నియోజకవర్గానికి చెందిన ఓ వృద్ధుని కోరిక మేరకు స్పందించి సీఎం చంద్రబాబు ట్వీట్



అమరావతి, సింధూరదర్శిని: తనను కలవాలన్న ఓ వృద్ధుని కోరికకు స్పందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం కామధేనువు లంక గ్రామానికి చెందిన సానబోయిన సత్యనారాయణకు చంద్రబాబు అంటే ఎంతో అభిమానం. ఒక్కసారైనా చంద్రబాబును కలవాలని అనుకున్నారు. రేపు సిద్ధాంతంలో జరిగే మీ భూమి...మీ హక్కు కార్యక్రమానికి వస్తోన్న సీఎం చంద్రబాబు సభకు వెళ్లేందుకు సత్యనారాయణ సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని ఓ యువకుడు వీడియో తీసి సోషల్ మీడియోలో పోస్ట్ చేశాడు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి సత్యనారాయణ గారూ...రేపు కలుద్దాం అంటూ ట్వీట్ చేశారు.

# సినిమా న్యూస్



గోల్డెన్ అవర్ ఫోటోషూట్‌లో మెరిసిన రోష్ని వాలియా సెప్టెంబర్ 20, 2001న ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జన్మించిన రోష్ని వాలియా, బాలనటిగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ప్రతిభావంతులైన భారతీయ నటి.

## నాని ఫ్యాన్స్‌కు మరో షాక్.. ది ప్యారడైజ్ మళ్లీ వాయిదా?


నేచురల్ స్టార్ నాని హీరోగా, డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా ది ప్యారడైజ్ మరోసారి వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. దసరా వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ప్రారంభం నుంచే ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే షూటింగ్ షెడ్యూళ్లలో జరిగిన జాప్యం కారణంగా సినిమా రిలీజ్ డేట్ పదేపదే మారుతూ వస్తోంది. మొదట ఈ సినిమాను 2026 మార్చిలో రిలీజ్ చేయాలని భావించిన నిర్మాతలు, పనులు పూర్తి కాకపోవడంతో ఆగస్ట్ 21కు వాయిదా వేశారు. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితులను బట్టి ఆ తేదీకి కూడా సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని ఫిల్మ్ నగర్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో ది ప్యారడైజ్ ఖాళీ చేయబోతున్న స్లాట్‌ను క్యాష్ చేసుకునేందుకు మాస్ మహారాజా రవితేజ రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. డైరెక్టర్ శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఇరుముడి సినిమాను ఆగస్ట్ 21న రిలీజ్ చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. రీసెంట్ గా




రిలీజైన గ్లింప్స్‌కు ఆడియన్స్ నుంచి వచ్చిన విశేష స్పందనకు ధన్యవాదాలు తెలుపుతూ మేకర్స్ రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో ఆగస్ట్ 21 తేదీపై ఉన్న సందిగ్ధతకు తెరపడింది. పెద్ద సినిమాల పోటీ మధ్య సరైన రిలీజ్ విండో కోసం ఎదురు చూస్తున్న ఇరుముడి టీమ్, ది ప్యారడైజ్ మళ్లీ వాయిదా పడొచ్చనే సంకేతాల నేపథ్యంలో ఆ డేట్ ను ఫైనల్ చేసినట్లు ఇండస్ట్రీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే ఈ పరిణామం నాని అభిమానులను కొంత నిరాశకు గురిచేస్తోంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ది ప్యారడైజ్ ఎప్పుడు విడుదల అవుతుందనే ప్రశ్నకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం కనిపించడం లేదు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను డైరెక్టర్ ఎక్కడా రాజీ పడకుండా తన విజన్‌కు అనుగుణంగా ప్రతి సన్నివేశాన్ని రూపొందిస్తున్నారని సమాచారం. అదే కారణంగా షూటింగ్ షెడ్యూళ్లు ఆలస్యమవుతున్నాయని, బడ్జెట్ కూడా అంచనాలను మించి పెరుగుతోందని టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. అయితే నిర్మాతలు మాత్రం సినిమా క్వాలిటీ విషయంలో ఎలాంటి రాజీకి సిద్ధంగా లేరని చెబుతున్నారు. అందుకే రిలీజ్ లేటైనా ఆడియన్స్ కు ఒక ప్రత్యేకమైన అనుభూతిని అందించేలా సినిమాను తీర్చిదిద్దుతున్నారట. ప్రస్తుతం ది ప్యారడైజ్ కొత్త రిలీజ్ డేట్ పై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, ఆగస్ట్ 21న ఇరుముడి బాక్సాఫీస్ బరిలోకి దిగడం మాత్రం ఖాయమైంది. దీంతో రానున్న రోజుల్లో ఈ రెండు సినిమాల చుట్టూ మరింత ఆసక్తికరమైన చర్చలు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## మూడు రోజుల్లోనే భారీ వసూళ్లు.. అన్‌స్టాపబుల్‌గా దూసుకుపోతున్న 'పెద్ది'

**బాక్సాఫీస్ వద్ద 'పెద్ది' సినిమాకు వసూళ్ల వర్షం**
**మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 236.7 కోట్ల గ్రాస్**
**అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్తోందని ప్రకటించిన చిత్రబృందం**




మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వచ్చిన పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. ఈ చిత్రం విడుదలైన కేవలం మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 236.7 కోట్ల గ్రాస్ వసూలు చేసి అన్‌స్టాపబుల్‌గా దూసుకుపోతోంది. ఈ సినిమా తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 135.36 కోట్ల భారీ గ్రాస్‌తో అద్భుతమైన ఆరంభాన్ని అందుకుంది. రెండో రోజు ముగిసేసరికి ఈ వసూళ్లు రూ. 81.8 కోట్లకు చేరాయి. తాజాగా మూడో రోజు కూడా అదే జోరు కొనసాగించి, మొత్తం రూ. 236.7 కోట్ల గ్రాస్‌ను సాధించినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా 'బాక్సాఫీస్ ఛాంపియన్ పెద్ది అన్‌స్టాపబుల్' అనే క్యాప్షన్‌తో ఓ ప్రత్యేక పోస్టర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేసింది. థియేటర్ కలెక్షన్లతో పాటు ఆన్‌లైన్ టికెట్ అమ్మకాల్లోనూ ఈ సినిమా సరికొత్త రికార్డులు నెలకొల్పుతోంది. ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్‌లు అయిన బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ యాప్‌లలో కలిపి ఇప్పటివరకు ఏకంగా 4 మిలియన్లకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. వారాంతంలో రికార్డు స్థాయి వసూళ్లు సాధించిన ఈ చిత్రం, రానున్న రోజుల్లో మరిన్ని మైలురాళ్లను అందుకుంటుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## మహేష్ కి సవాల్.. కుంభగా సరికొత్త గ్లోబల్ విలనిజం!

దర్శక ధీరుడు రాజమౌళి సినిమా అంటే హీరో పాత్ర మాత్రమే కాదు. కథలోని ప్రతి ముఖ్య పాత్రకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత.. బలమైన వ్యక్తిత్వం ఉంటాయి. –బాహుబలి–లో భల్లాళదేవ, –ఆర్ఆర్ఆర్ – లో రామ్–భీమ్ పాత్రలను జక్కన్న తీర్చిదిద్దిన తీరే అందుకు నిదర్శనం. ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ తో రాజమౌళి తెరకెక్కిస్తోన్న అంత ర్జాతీయ స్థాయి అడ్వెంచర్ యాక్షన్ డ్రామా వారణాసిపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు.. ఈ భారీ ప్రాజెక్టులో మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకమైన.. అత్యంత శక్తిమంతమైన కుంభ అనే పాత్రలో కనిపించనున్నారు. –కుంభ– అనే పేరు వినడానికి ఎంతో పవర్‌ఫుల్‌గా ఉన్నా? ఆ పాత్ర స్వభావాన్ని, కథలో దానికి ఉన్న గాంభీర్యాన్ని ప్రతిబింబించేలా రాజమౌళి ఓ ప్రత్యేకమైన మాస్టర్ ప్లాన్‌తో ఈ క్యారెక్టర్‌ను డిజైన్ చేసినట్లు తాజాగా ప్రచారం జరుగుతోంది. సినిమాలో కుంభ పాత్ర కేవలం సాధారణ విలన్‌గా కాకుండా.. హీరో పాత్రతో సమానమైన మైండ్ గేమ్స్ ఆడే విలక్షణమైన యాంటీ–హీరో లేదా శక్తిమంతమైన శత్రువుగా ఉండబోతోందని సమాచారం. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ గ్లోబల్ అడ్వెంచర్ డ్రామాలో మహేష్ బాబు పాత్రకు ఎదురయ్యే అతిపెద్ద సవాలుగా కుంభ క్యారెక్టర్ నిలుస్తుందంటున్నారు. శారీరక దారుఢ్యంతో పాటు అపారమైన మేధస్సు ఉన్న పాత్రగా దీనిని తీర్చిదిద్దడం వల్ల వెండితెరపై మహేష్ –పృథ్వీరాజ్ ల మధ్య వచ్చే మైండ్ గేమ్స్, ఘర్షణ సన్నివేశాలు థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త హై ఇస్తాయని భావిస్తున్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ కేవలం మలయాళంలోనే కాకుండా పాన్–ఇండియా స్థాయిలో అద్భుతమైన నటన స్క్రీన్ ప్రెజెన్స్‌తో మెప్పించారు. నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలను సైతం తనదైన రాజసంతో.. గాంభీర్యంతో పండించగల సత్తా ఆయనకు ఉంది. రాజమౌళికి నటులలోని అసలైన ప్రతిభను సరికొత్త కోణంలో ఆవిష్కరించడం బాగా తెలుసు. అందుకే పృథ్వీరాజ్ లాంటి వెర్సటైల్ నటుడిని ఎంచుకుని ఆయన ఇమేజ్‌కు సరిగ్గా సరిపోయేలా.. అదే సమయంలో ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని భిన్నమైన గెటప్ – క్యారెక్టరైజేషన్‌తో కుంభ పాత్రను ప్రజెంట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ గ్లోబల్ ప్రాజెక్ట్ కోసం రాజమౌళి అంతర్జాతీయ స్థాయి సాంకేతిక నిపుణులతో కలిసి పనిచేస్తున్నారు. –కుంభ– పాత్ర తాలూకా విజువల్స్, కాస్ట్యూమ్స్ , యాక్షన్ స్టంట్స్ కోసం హాలీవుడ్ స్థాయి విఎఫ్ఎక్స్ –స్టంట్ కొరియోగ్రఫీని ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ పాత్ర కేవలం భారతీయ ప్రేక్షకులనే కాకుండా విదేశీ ఆడియన్స్‌ను సైతం కట్టిపడేసేలా గ్లోబల్ అప్పీల్‌తో ఉండబోతోందిట. ఇందుకోసం ప్రీ–ప్రొడక్షన్ దశలోనే కుంభ క్యారెక్టర్‌కు సంబంధించి ప్రత్యేకమైన వర్క్‌షాప్స్ కూడా నిర్వహించారాని ఆలస్యంగా వెలుగులోకి వస్తోంది.

## వచ్చేస్తోంది బిగ్ బాస్ 10.. నాగార్జున 'దశావతారం' ప్రోమో వచ్చేసింది!



బుల్లితెరపై అత్యంత ప్రేక్షకాదరణ పొందిన రియాలిటీ షో 'బిగ్ బాస్ తెలుగు' పదో సీజన్‌తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ఇప్పటికే తొమ్మిది సీజన్లను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ షో, ఇప్పుడు ఒక మైలురాయి లాంటి పదో సీజన్‌లోకి అడుగుపెడుతోంది. కింగ్ నాగార్జున మరోసారి హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ ల్యాండ్‌మార్క్ సీజన్‌కు 'దశావతారం' అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌ను పరిచయం చేస్తూ స్టార్ మా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ అధికారిక ప్రోమోను విడుదల చేశాయి.

**ఏమిటీ 'దశావతారం' కాన్సెప్ట్?**

తాజాగా విడుదలైన ప్రోమోలో హోస్ట్ అక్కినేని నాగార్జున సరికొత్త స్టైలిష్ లుక్‌లో కనిపించారు. పదో సీజన్ కావడంతో, ఈ పదేళ్ల ప్రయాణాన్ని గుర్తుచేస్తూ పది రకాల సరికొత్త అవతారాలతో వినోదం, డ్రామా, ట్విస్టులు అంతకుమించి ఉంటాయని నాగార్జున హింట్ ఇచ్చారు. ఈ ప్రోమో ద్వారా షోపై అంచనాలను భారీగా పెంచే ప్రయత్నం చేశారు. ఈ ప్రత్యేకమైన సీజన్ కోసం బిగ్ బాస్ హౌస్‌ను కూడా గతంలో కంటే వినూత్నంగా తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం.

**ప్రేక్షకుల్లో ఎందుకీ సందేహాలు?**

ప్రోమో ద్వారా అంచనాలు పెంచడం బాగానే ఉన్నా, గత అనుభవాల దృష్ట్యా కొందరు నెటిజన్లు, ప్రేక్షకులు పెదవి విరుస్తున్నారు. గత సీజన్‌లో 'ఉల్టా–పుల్టా' అంటూ భారీ హైప్ ఇచ్చినా, చివరికి షో రొటీన్ టాస్కులు, గ్రూపిజం, అవే గొడవలతోనే సాగిందనే విమర్శలు వచ్చాయి. ఇప్పుడు కూడా 'దశావతారం' అంటూ క్లాస్ ప్రోమో వదిలారు కానీ, షో ప్రారంభమయ్యాక కంటెంట్ నిజంగా కొత్తగా ఉంటుందా లేక ఎప్పటిలాగే నీరసంగా సాగుతుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. హైప్ క్రియేట్ చేయడంలో సక్సెస్ అవుతున్న మేకర్స్, కంటెంట్ విషయంలో తేలిపోతున్నారనేది ప్రధాన విమర్శ.

**కంటెస్టెంట్ల వేట షురూ**

ప్రస్తుతం బిగ్ బాస్ నిర్వాహకులు పదో సీజన్ కోసం కంటెస్టెంట్ల వేటలో నిమగ్నమయ్యారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, బుల్లితెర నటీనటులు, కొంతమంది వివాదాస్పద సెలబ్రిటీలను సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. వీలైనంత త్వరగా ఈ సీజన్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొత్తంమీద, 'దశావతారం' కాన్సెప్ట్‌తో బిగ్ బాస్ 10పై భారీ అంచనాలే ఉన్నాయి. అయితే, కేవలం ప్రోమోలకే పరిమితం కాకుండా, కంటెంట్‌లో కూడా కొత్తదనం చూపిస్తేనే ఈ ల్యాండ్‌మార్క్ సీజన్ విజయవంతం అవుతుందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు.

Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662